ప్రజాశక్తి

ఆదివారం 5 అక్టోబర్ 2025

8 పేజీలు

విశాఖపట్నం

అనకాపల్లి

సమస్యలపై గరం గరం

జెడ్పి చైర్‌పర్సన్ పోడియం ఎదుట నిరసన తెలియజేస్తున్న సిపిఎం జెడ్పిటిసి గంగరాజు, ఏజెన్సీ ప్రజాప్రతినిధులు

- ప్రజలకు హానిచేసే హైడ్రో, బల్క్ డ్రగ్ ప్రాజెక్టులు వద్దు
- అల్లూరి జిల్లా కలెక్టర్ తీరుపై ఏజెన్సీ జెడ్పిటిసిలు ఆగ్రహం
- చైర్‌పర్సన్ పోడియం ఎదుట నిరసన
- వాడీవేడిగా జెడ్పి సర్వసభ్య సమావేశం

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : ఉమ్మడి విశాఖ జిల్లా ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం శనివారం వాడీవేడిగా సాగింది. ప్రజా సమస్యలపై జెడ్పిటిసిలు ప్రశ్నల వర్షం కురిపించారు. ప్రజలకు హాని కలిగించే హైడ్రో పవర్ ప్రాజెక్టులు, బల్క్ డ్రగ్ పార్కును నిలిపివేయాలని డిమాండ్ చేశారు. శనివారం జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్ర అధ్యక్షతన జెడ్పి సర్వసభ్య సమావేశం జరిగింది. సిపిఎం అనంతగిరి జెడ్పిటిసి దీసరి గంగరాజు మాట్లాడుతూ అల్లూరి జిల్లా కేంద్రం పాడేరులో ఉన్న జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో రెండు రోజులుగా విద్యుత్, నీటి సరఫరా లేదని, సెల్ ఫోన్ల వెలుతురులో ఆపరేషన్లు చేసే పరిస్థితి నెలకొందని చెప్పారు. ఇంత దారుణమైన పరిస్థితి ఉన్నప్పటికీ అక్కడి కలెక్టర్ స్పందన కరువైందన్నారు. గిరిజనులంటే ఆయనకు, ఉన్నతాధికారులకు ఎంత నిర్లక్ష్యమో ఈ సంఘటన రుజువు చేస్తుందన్నారు. ఈ విషయాన్ని జెడ్పి సమావేశంలో ప్రశ్నించాలని గిరిజన ప్రాంత జెడ్పిటిసిలు, ప్రజా ప్రతినిధులు హాజరయ్యారని, కలెక్టర్ మాత్రం హాజరుకాలేదని తెలిపారు. ఇదే కలెక్టర్ తమ ప్రాంతంలో ఏర్పాటు చేస్తున్న హైడ్రో పవర్ ప్రాజెక్టు కోసం అరకు కేంద్రంగా జిల్లా అధికారులను వెంటబెట్టుకొని నవయుగ, అదాని కంపెనీలకు లబ్ధి చేకూర్చేందుకు గిరిజనులను మిగతా 2లో..

గోవాడ సుగర్స్‌పై మాట్లాడుతున్న ఎమ్మెల్సీ బొత్స

రౌండ్ టేబుల్ సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్సీ ఎంవిఎస్.శర్మ

పిపిపిని ఉపసంహరించుకోండి

- ప్రభుత్వ రంగంలోనే వైద్య విద్య, ప్రజారోగ్యాన్ని కొనసాగించండి
- రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తలు

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన మెడికల్ కళాశాలల పిపిపి విధానాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని పలువురు వక్తలు డిమాండ్ చేశారు. ప్రభుత్వ రంగంలోనే వైద్య విద్య, ప్రజారోగ్యం కొనసాగాలని అభిప్రాయపడ్డారు. 'ప్రభుత్వ వైద్య కళాశాలలు పిపిపిల పరం - ప్రజలకు నష్టం' అన్న అంశంపై ప్రజా ఆరోగ్య వేదిక, పీపుల్ ఫర్ ఇండియా విశాఖపట్నం ఛాప్టర్ ఆధ్వర్యంలో అల్లూరి విజ్ఞాన కేంద్రంలో శనివారం రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ద్రవిడ వర్సిటీ మాజీ ఉప కులపతి ప్రొఫెసర్ కెఎస్.చలం మాట్లాడుతూ గత ప్రభుత్వం మంజూరు చేసిన మెడికల్ కాలేజీలను ప్రస్తుత ప్రభుత్వం నిర్వహిస్తే నష్టమేమీ రాదన్నారు. ప్రజలకు ఎంతో మేలు చేకూరుతుందని అన్నారు. ఆ కాలేజీల పెట్టుబడి కోసం ఎల్ఐసి మిగతా 2లో..

వార్త 6లో..

నర్సీపట్నంలో ఆటోడ్రైవర్లకు చెక్కు అందజేస్తున్న అయ్యన్న, కొల్లు, సిఎం రమేష్

ఆటో డ్రైవర్లకు అండగా ఉన్నాం

స్పీకర్ అయ్యన్నపాత్రుడు, మంత్రులు డోలా, కొల్లు

అదాని సిమెంట్ ఫ్యాక్టరీని అడ్డుకుంటాం

రౌండ్ టేబుల్ సమావేశంలో పలు సంఘాలు, కాలనీల ప్రతినిధులు

ప్రజాశక్తి - గాజువాక : ప్రజలకు, పర్యావరణానికి హానికరమైన అదాని సిమెంట్ ఫ్యాక్టరీని ఐక్యంగా అడ్డుకుంటామని, ఈ నెల 8న జరిగే పబ్లిక్ హియరింగ్‌ను అందరూ వ్యతిరేకించాలని, ఫ్యాక్టరీని ఇక్కడ నుంచి వెళ్లగొట్టే వరకు తాడోపేడో తేల్చుకుంటామని పలువురు వక్తలు అన్నారు. అదాని సిమెంట్ ఫ్యాక్టరీ అనుమతుల రద్దు చేయాలని కోరుతూ వార్వా, నివాస్, వాయిస్ ఆఫ్ గాజువాక ఆధ్వర్యంలో గాజువాక క్లబ్‌లో శనివారం రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. 35 సంఘాలు, గాజువాకలోని వివిధ కాలనీల ప్రతినిధులు పాల్గొన్నారు. ప్రభుత్వానికి హెచ్చరిక పంపారు.

రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొన్న పలు సంఘాల, కాలనీల ప్రతినిధులు

సిపిఎం గాజువాక జోన్ కార్యదర్శి ఎం.రాంబాబు మాట్లాడుతూ ఇప్పటికే అదాని మిగతా 2లో..

శ్రద్ధాంజలి

జననం : 06-06-1973

మరణం: 18-09-2025

కీ॥శే॥ మీసాల అప్పలనాయుడు గారు

మీరు మాపై చూపిన ప్రేమ, ఆప్యాయతలు, మా భవిష్యత్తును నిర్మించిన మీ కృషి మా మనస్సులో ఎప్పటికీ నిలిచే ఉంటాయి.

కుటుంబ ఉన్నతికై అహర్నిశలు శ్రమించి, మా భవితకు బంగారు బాటలు వేసి అకాల మరణంతో అనంతలోకాలకు వెళ్ళిన మీ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థిస్తూ...

భార్య : శ్రీదేవి

కుమారులు : మీసాల దినేష్‌నాయుడు, తరుణ్‌తేజ

కుటుంబ సభ్యులు : సుంకరి అప్పలనాయుడు, లెంక సన్యాసప్పడు గొర్లె తాత, మీసాల నర్సినాయుడు & బ్రదర్స్

పెద్దకర్మ : తేది 05-10-2025 ఆదివారం మధ్యాహ్నం 12 గం॥ల నుంచి ఆనందపురం (రామాలయం దగ్గర) మా స్వగృహం వద్ద జరుగును.

సెల్ : 9391404363, 9703201699

మొదటి పేజీ తరువాయి..

పిపిపిని ఉపసంహరించుకోండి

వంటి సంస్థ సహకారం తీసుకుని ప్రభుత్వమే కొనసాగిస్తే బాగుంటుందని అభిప్రాయపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వమే ఒక కమిటీని ఏర్పాటు చేసి ఐఎఎస్ అధికారుల పర్యవేక్షణలో వీటిని నిర్మించి, ప్రభుత్వమే నడిపిస్తే సర్కారుకు ప్రయోజనకరమన్నారు. పిపిపి విధానాన్ని వెనక్కి తీసుకుని 17 మెడికల్ కాలేజీలను ప్రభుత్వమే నిర్వహించాలన్నారు. ఉత్తరాంధ్ర పట్టభద్రుల నియోజకవర్గం మాజీ ఎమ్మెల్సీ ఎంవిఎస్.శర్మ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం పేద, మధ్య తరగతి విద్యార్థులకు వైద్య విద్యను దూరం చేస్తుందన్నారు. సంపద సృష్టిస్తాననే నినాదంతో ముందుకొచ్చిన చంద్రబాబు ప్రభుత్వం పిపిపి పేరుతో ప్రభుత్వ, ప్రజల సంపదను ప్రైవేటుపరం చేస్తోందని మండిపడ్డారు. తాజా విధానం వల్ల డబ్బు ఉన్నవారే చదువుకునే పరిస్థితి ఉంటుందన్నారు. ప్రతిభకు చోటు దక్కదన్నారు. ప్రయివేటు కళాశాలలు అనేక అక్రమాలకు పాల్పడుతున్నాయని తెలిపారు. వైద్య సీట్ల కోసం జాతీయ మెడికల్ కౌన్సిల్‌కు తప్పుడు లెక్కలు చూపుతున్నాయన్నారు. వైద్య కళాశాలలు ప్రభుత్వ రంగంలో ఉంటేనే సేవా దృక్పథం ఉంటుందని, ప్రైవేట్ చేతుల్లో ఉంటే వ్యాపార ధోరణి ఉంటుందని చెప్పారు. దుందుడుకుగా ముందుకెళ్తే నాడు జనార్ధనరెడ్డికి పట్టిన గతే చంద్రబాబుకూ పడుతుందని హెచ్చరించారు. ప్రజా ఉద్యమం ఫలితంగా అప్పట్లో జనార్ధన రెడ్డి అధికారాన్ని కోల్పోయిన విషయాన్ని గుర్తుచేశారు. కరోనా సమయంలో ప్రభుత్వ ఆస్పత్రులు మాత్రమే ప్రజలకు సేవ చేశాయని శర్మ అన్నారు. ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు పి.రామ్మోహన్ మాట్లాడుతూ వైద్య విద్య ప్రైవేటుపరమైతే జరగబోయే పరిణామాలను వివరించారు. సమావేశంలో ప్రజారోగ్య వేదిక అధ్యక్షులు కామేశ్వరరావు, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు జి.అజయ్, ఐసిఇయు అధ్యక్ష, కార్యదర్శులు కామేశ్వరి. వరప్రసాద్, ఐద్వా నాయకులు కుమారి, వార్వా, నివాస్ నాయకులు ప్రకాష్‌రావు, సిఐటియు నాయకులు పి.మణి, ఆశా వర్కర్ల యూనియన్ నాయకులు వి.మేరీ, గిరిజన సంఘం నాయకులు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

అదాని సిమెంట్ ఫ్యాక్టరీని అడ్డుకుంటాం

గంగవరం పోర్టు కాలుష్యం వల్ల ఈ ప్రాంత ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. అది చాలదన్నట్టు పెదగంట్యాడ మండల పరిధిలో 20 ఎకరాల విస్తీర్ణంలో అదాని సిమెంట్ ఫ్యాక్టరీని ఏర్పాటు చేస్తున్నారన్నారు. అది నిర్మాణం జరిగితే గాజువాక నివాసానికి ఉపయోగపడదని ఆందోళన వ్యక్తం చేశారు. దీని ప్రభావం పది లక్షల మందిపై ఉంటుందన్నారు. ఐద్వా గాజువాక జోన్ నాయకులు ఎం.శ్రీదేవి మాట్లాడుతూ ఫ్యాక్టరీకి వ్యతిరేకంగా ఇప్పటి వరకూ జరిపిన పోరాటాలను తెలియజేశారు. సిపిఐ ప్రాంతీయ కార్యదర్శి కె.సత్యనారాయణ మాట్లాడుతూ ఒడిశా నుంచి తరిమేసిన అదాని సిమెంట్ ఫ్యాక్టరీని పెదగంట్యాడలో ఏర్పాటు చేయడం దారుణమన్నారు. ఆంధ్రప్రదేశ్ పౌర హక్కుల సంఘం మాజీ జిల్లా అధ్యక్షులు టి.శ్రీరామ్మూర్తి మాట్లాడుతూ సిమెంట్ ఫ్యాక్టరీ కాలుష్యంతో ప్రజలు అనారోగ్యాల బారిన పడతారన్నారు. స్నేహపురి కాలనీ అసోసియేషన్ కార్యదర్శి కె.వెంకటేశ్వరరాజు మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యేను కలిసి వినతి పత్రం అందజేయాలని కోరారు. నడుపూరు గ్రామ అధ్యక్షులు ఎం.అచ్చంనాయుడు మాట్లాడుతూ పబ్లిక్ హియరింగును అడ్డుకోవడానికి పెద్ద ఎత్తున జనం తరలిరావాలన్నారు. గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు అన్నయ్య శంకరరావు కుమారుడు పల్లా కార్తీక్ మాట్లాడుతూ ఫ్యాక్టరీని వ్యతిరేకించాలని కోరారు. ఈ ఆందోళనకు తాను మద్దతు ఇస్తున్నట్లు తెలిపారు. జనవిజ్ఞాన వేదిక నాయకులు డాక్టర్ రమేష్ కుమార్ మాట్లాడుతూ ఈ సిమెంట్ ఫ్యాక్టరీలో ఉత్పత్తి ప్రారంభిస్తే ప్రజల్లో ఊపిరితిత్తుల సమస్యలు, గుండె సమస్యలు వచ్చే ప్రమాదముందన్నారు. స్టీల్ సిఐటియు సీనియర్ నాయకులు ఎన్.రామారావు అధ్యక్షతన జరిగిన ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో వివిధ కాలనీల సంక్షేమ సంఘం నాయకులు ఎల్.బంగారు నాయుడు, ఎస్‌వికె.పరశురాం. సిహెచ్.సత్యనారాయణ, రాజు, బలరాం, అప్పారావు, కామేశ్వరి, అచ్యుతరావు, ఆదిత్య, వనజాక్షి, మాటూరి శ్రీనివాసరావు, లోకేశ్వరరావు, వార్వా, నివాస్ నాయకులు గురప్ప, త్రినాథ్‌స్వామి పాల్గొన్నారు. అనంతరం కార్యాచరణ ప్రకటించారు. ఈ నెల 5న అన్ని అపార్టుమెంట్ల వద్ద ప్లకార్డులు ప్రదర్శించాలని, 6న పొల్యూషన్ కంట్రోల్ బోర్డుకు ప్రతి ఒక్కరు వినతి పత్రం సమర్పించాలని, 7న పల్లేలు మోగించాలని తీర్మానించారు.

డిసెంబర్‌లో క్రెడాయ్ ప్రాపర్టీ ఎక్స్‌పో

ప్రజాశక్తి-విశాఖ కలెక్టరేట్ : క్రెడాయ్ విశాఖపట్నం చాప్టర్ 11వ ప్రాపర్టీ ఎక్స్‌పోను డిసెంబర్ 19,20,21వ తేదీల్లో ఎంవిపి కాలనీ బీచ్‌రోడ్‌లోని గాదిరాజు ప్యాలెస్, కన్వెన్షన్ సెంటర్‌లో నిర్వహిస్తున్నట్లు, క్రెడాయ్ విశాఖపట్నం చాప్టర్ కార్యదర్శి వి.శ్రీనివాసరావు, అధ్యక్షుడు ఈ.అశోక్‌కుమార్, చైర్మన్ వి. ధర్మేందర్ తెలిపారు. శనివారం నగరంలోని ఒక హోటల్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ రియల్‌ఎస్టేట్ రంగంలో విశ్వసనీయతకు మారుపేరుగా ఎక్స్‌పో నిలిచిందని కొనుగోలుదారులు ఎక్స్‌పో కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారన్నారు. అన్ని కీలక వాటాదారులను ఒకచోట చేర్చడమే ఈ ఎక్స్‌పో లక్ష్యం అన్నారు. ప్రవేశం ఉచితం అన్నారు. సమావేశంలో సహాయ కార్యదర్శి సిహెచ్ గోవిందరాజు పాల్గొన్నారు.

వసతి గృహ విద్యార్థులకు పచ్చ కామెర్లు

ప్రజాశక్తి-విశాఖ కలెక్టరేట్ : మన్యం పార్వతీపురం జిల్లా కురుపాం మండలం శివన్నపేట ఎపి బాలికల వసతిగృహ విద్యార్థినులు 22 మంది పచ్చకామెర్ల వ్యాధితో కెజిహెచ్‌కు వచ్చారని, వారిని చేర్చుకున్నామని కెజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ ఐ.వాణి మీడియాకు తెలిపారు. వారందరికీ గ్యాస్ట్రో ఎంటరాలజీ, జనరల్ మెడిసిన్, పిడియాట్రిక్స్ డిపార్టుమెంట్స్ పరిధిలో వైద్యబృందం పరీక్షించి అవసరమైన వైద్యపరీక్షలు నిర్వహించిందన్నారు. ప్రస్తుతం అందరి ఆరోగ్యం స్థిరంగా ఉందని తెలిపారు. డాక్టర్ ఎస్.నవీన్, డాక్టర్ బి.కిరణ్‌కుమార్, పిడియాట్రిక్స్ విభాగాధిపతి డాక్టర్ బి.ఎస్.చక్రవర్తి పర్యవేక్షణలో చికిత్సలు కొనసాగుతున్నాయన్నారు.

సమస్యలపై గరం గరం

(మొదటి పేజీ తరువాయి..)

ఒప్పించడానికి మాత్రం వస్తున్నారని మండిపడ్డారు. గిరిజన సమస్యలపై కలెక్టర్ నిర్లక్ష్య తీరును ఖండిస్తూ గంగరాజు నాయకత్వంలో ఏజెన్సీ ప్రాంత జెడ్‌పిటిసిలు శెట్టి రోషిణి (అరకు), కూడ బొంజుబాబు (పెదబయలు) తదితరులు జెడ్‌పి చైర్‌పర్సన్ పోడియం వద్ద పెద్ద ఎత్తున నిరసన తెలిపారు. స్పందించిన చైర్‌పర్సన్ సుభద్ర సమావేశంలో ఉండగానే అల్లూరి జిల్లా కలెక్టర్‌కు ఫోన్ చేసి పాడేరు జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆసుపత్రి దుస్థితిని వివరించారు. ఎందుకు చర్య తీసుకోలేదని ప్రశ్నించారు. అనంతరం ఏజెన్సీ ప్రాంతంలో హైడ్రో పవర్ ప్రాజెక్టులను రద్దు చేయాలని గంగరాజు ప్రతిపాదించగా ఈ ప్రాజెక్టుల వల్ల ఏజెన్సీ ప్రాంతం ముంపునకు గురవుతుందని, వాతావరణానికి, రైతులకు తీవ్ర నష్టం కలుగుతుందని, ఆ ప్రాజెక్టులను ఆపాలని, ప్రస్తుతం జరుగుతున్న సర్వేను వెంటనే నిలిపివేయాలని ఏజెన్సీ జెడ్‌పిటిసిలు డిమాండ్ చేశారు. ఏజెన్సీ ప్రాంతంలో రైతులకు అందిస్తున్న ఉచిత విత్తనాలు నాసిరకంగా ఉన్నాయని, బూజు పట్టాయని తెలిపారు. అందుకు బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

గోవాడ సుగర్ ఫ్యాక్టరీని ప్రభుత్వం ఆదుకోవాలి : బొత్స

శాసనమండలి ప్రతిపక్ష నేత, ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ గోవాడ సుగర్ ఫ్యాక్టరీని ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. ఫ్యాక్టరీ రైతులకు బకాయి ఉన్న సుమారు రూ.30 కోట్లను తక్షణమే ఇవ్వాలన్నారు. ఫ్యాక్టరీకి మొత్తం ఉన్న బకాయిలు రూ.178 కోట్లను ప్రభుత్వమే చెల్లించాలన్నారు. ఫ్యాక్టరీని సహకార రంగంలోనే కొనసాగించాలని కోరారు. బుచ్చెయ్యపేట జెడ్‌పిటిసి దొండా రాంబాబు కూడా ఇదే విషయాన్ని ప్రస్తావించారు. ఈ అంశంపై బొత్స సత్యనారాయణ చేసిన ప్రతిపాదన మేరకు ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానం ఆమోదించారు. రాజ్యసభ సభ్యులు గొల్ల బాబూరావు మాట్లాడుతూ నక్కపల్లి మండలంలో ఏర్పాటు చేస్తున్న ప్రమాదకర బల్క్ డ్రగ్ పార్కును రద్దు చేయాలన్నారు. ఈ విషయమై ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించాలని ఆయన ప్రతిపాదించగా సమావేశం ఆ మేరకు తీర్మానాన్ని ఆమోదించింది. శాసనమండలి సభ్యురాలు వరుదు కల్యాణి మాట్లాడుతూ మాకవరపాలెం మండలంలో ఏర్పాటు చేస్తున్న ప్రభుత్వ మెడికల్ కాలేజీని ప్రైవేటుపరం చేయడం తగదన్నారు. అచ్యుతాపురం మండలం పారిశ్రామిక ప్రాంతమని, అక్కడ తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని, అంబులెన్సులు తక్కువగా ఉండటం వల్ల అనేకమంది ప్రాణాలు కోల్పోవలసి వస్తోందని అచ్యుతాపురం, మునగపాక జెడ్‌పిటిసిలు తెలిపారు. ఈ సమస్యను తక్షణమే పరిష్కరించాలని కోరారు.

జెడ్‌పి చైర్‌పర్సన్ సుభద్ర మాట్లాడుతూ అల్లూరి జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, కమ్యూనిటీ ఆరోగ్య కేంద్రాలలో మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు. సరైన వైద్య సదుపాయం అందక గిరిజన ప్రాంత ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. సమావేశంలో జిల్లా పరిషత్ ఉప కార్యనిర్వహణ అధికారి కె.రాజ్‌కుమార్, పరిషత్ పరిపాలన అధికారులు పాల్గొన్నారు.

అన్నదాన కార్యక్రమంలో అపశృతి

వేడి గంజి పడి 20 మందికి తీవ్ర గాయాలు

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని జాలరి పేట పిల్లా అప్పయ్యమ్మ సంఘం వద్ద శనివారం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమం సందర్భంగా అన్నం మార్చే క్రమంలో సలసల మరిగిన వేడి గంజి ఒలికి పక్కన ఉన్న వారిపై పడటంతో 20 మందికి చేతులు, కాళ్లు కాలాయి. వారిలో ఆరుగురు చిన్నారులు ఉన్నారు. అనుకోకుండా జరిగిన ఈ సంఘటనలో గాయపడ్డ వారంతా ఒక్కసారిగా బాధ భరించలేక హాహాకారాలు చేశారు. వారందరినీ హుటాహుటిన కెజిహెచ్‌కు తరలించారు. ఈ సందర్భంగా కెజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ ఐ.వాణి మాట్లాడుతూ గాయపడ్డ వారికి ప్రాథమిక చికిత్స, డ్రెస్సింగ్ చేసి, ప్లాస్టిక్ సర్జరీ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో అడ్మిట్ చేయటం జరిగిందని చెప్పారు. ఎవరికి ఎటువంటి ప్రాణాపాయమూ లేదన్నారు. బాధితులను బిజెపి బిసి విభాగం నేత మూల వెంకట్రావు ఆసుపత్రికి వెళ్లి పరామర్శించారు.

సిఎం చంద్రబాబు ఆవేదన

గంజి పడి చిన్నారులు గాయపడిన ఘటనపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్‌తో మాట్లాడి పిల్లల ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. ఈ ప్రమాదంలో గాయపడిన చిన్నారులకు మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించారు.

కెజిహెచ్‌లో చికిత్స పొందుతున్న బాధితులు

BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS, AT :: VIJAYAWADA
Arbitration Claim Petition No. 86/2025

Between:-
Kapil Chits (Kosta) Pvt. Ltd,
Rep. By it's Assistant Divisional Manager,
Governorpeta Branch, Vijayawada.
....Disputant

AND

Jemmullamudi Anil Kumar & Others
...Opponents

Notice to Opponents 1 & 2

1. Jemmullamudi Anil Kumar, S/o. Danayya, R/o. H. No. 20-12-36, Bhulokareddy Street, Pedagantyada, Visakhapatnam, Visakhapatnam District.
(Opponent No. 1)
2. Jammula Anjibabu, S/o. Nageswara Rao, R/o. H. No. 10-1-101/3, Kailash Nagar, Gajuwaka, Visakhapatnam, Visakhapatnam District.
(Opponent No. 2)

Please take notice that the above Claim Petition had filed for recovery of claim amount and the Honourable Deputy Chit Registrar ordered notice to both of you and posted the case to 10-10-2025 for your appearance. So both of you are here by requested to appear before the office of Honourable Deputy Registrar of Chits Vijayawada, D. No. 55-6-7A, Opposite to Priya Childeren Hospital, Pantakaluva Road, Maruthi Colony, Patamata, Vijayawada- 520010 on **10-10-2025** at **11-30 A.M.** in person or through your Advocate, failing which the matter will be decided in your absence.

(By order of the Honourable Deputy Registrar)

Hearing Date: 10-10-2025

A. Prasoon Kumar,
Advocate
Vijayawada

BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS, AT::VIJAYAWADA
Arbitration Claim Petition No. 87/2025

Between:-
Kapil Chits (Kosta) Pvt. Ltd,
Rep. By it's Assistant Divisional Manager,
Governorpeta Branch, Vijayawada.
...Disputant

AND

Jemmullamudi Anil Kumar & Others
...Opponents

Notice to Opponents 1 to 3

1. Jemmullamudi Anil Kumar, S/o. Danayya, R/o. H. No. 20-12-36, Bhulokareddy Street, Pedagantyada, Visakhapatnam, Visakhapatnam District.
(Opponent No. 1)
2. Jammula Anjibabu, S/o. Nageswara Rao, R/o. H. No. 10-1-101/3, Kailash Nagar, Gajuwaka, Visakhapatnam, Visakhapatnam District.
(Opponent No. 2)
3. Vodiri Sateesh Kumar, S/o. Ramulu, R/o. H. No. 24-38-19/3 GF-103, Vuda Colony, Vinayaka Nagar, Pedagantyada, Visakhapatnam, Visakhapatnam District.
(Opponent No. 3)

Please take notice that the above Claim Petition had filed for recovery of claim amount and the Honourable Deputy Chit Registrar ordered notice to all of you and posted the case to 10-10-2025 for your appearance. So all of you are here by requested to appear before the office of Honourable Deputy Registrar of Chits Vijayawada, D. No. 55-6-7A, Opposite to Priya Childeren Hospital, Pantakaluva Road, Maruthi Colony, Patamata, Vijayawada-520010 on **10-10-2025** at **11-30 A.M.** in person or through your Advocate, failing which the matter will be decided in your absence.

(By order of the Honourable Deputy Registrar)

Hearing Date: 10-10-2025

A. Prasoon Kumar,
Advocate
Vijayawada

BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS, AT ::VIJAYAWADA
Arbitration Claim Petition No. 88/2024

Between:-
Kapil Chits (Kosta) Pvt. Ltd,
Rep. By it's Zonal Legal Officer,
Governorpeta Branch, Vijayawada.
...Disputant

AND

Kedarishetty Gurumurthy & Others
...Opponents

Notice to Opponent No. 2

1. Kedarsi Srinivasa Rao, S/o. Krishna Rao, R/o. D. No. 27-32/2, MIG-15, Gandhi Nagar, Near Water Tank, Pedagantyada, Gajuwaka, Visakhapatnam.
(Opponent No. 2)

Please take notice that the above Claim Petition had filed for recovery of claim amount and the Honourable Deputy Chit Registrar ordered notice to you and posted the case to 10-10-2025 for your appearance. So you are here by requested to appear before the office of Honourable Deputy Registrar of Chits Vijayawada, D. No. 55-6-7A, Opposite to Priya Childeren Hospital, Pantakaluva Road, Maruthi Colony, Patamata, Vijayawada-520010 on 10-10-2025 at 11-30 A.M. in person or through your Advocate, failing which the matter will be decided in your absence.

(By order of the Honourable Deputy Registrar)

Hearing Date: 10-10-2025

A. Prasoon Kumar,
Advocate
Vijayawada

ఆక్రమణలో ప్రభుత్వ గెడ్డలు

రూ.20 కోట్ల విలువైన భూములపై బడాబాబుల కన్ను

ప్రజాశక్తి- ఆనందపురం : ఆనందపురం మండలం రామవరం గ్రామ పరిధిలోని ప్రభుత్వ గెడ్డలపై అక్రమార్కుల కన్నుపడింది. కనిపించిన భూమిని పూడ్చి, మొక్కలు నాటి తమ అధీనంలోకి తీసుకుంటున్నారు. రెవెన్యూ అధికారులు మాత్రం చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. స్థానికుల సమాచారం ప్రకారం.. రామవరం రెవెన్యూ పరిధి సర్వే నెంబర్లు 52, 53, 56, 57లో గత వైసిపి ప్రభుత్వం పట్టణ పేదలకు ఇళ్ల నిర్మాణం కోసం భూసమీకరణ చేపట్టింది. పక్కనే ఉన్న సర్వే నెంబర్ 54లో సుమారు 12 ఎకరాల గెడ్డవాగు భూమిని గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ అక్రమంగా ఆక్రమించుకున్నారని స్థానికులు చెబుతున్నారు. అక్కడ నీలగిరి, టేకు, మామిడి మొక్కలు నాటి తన అధీనంలోకి తీసుకున్నాడని ఆరోపిస్తున్నారు. ఈ భూమి ముదపాక అడవి చెరువుకు వెళ్లే సహజ నీటి ప్రవాహ మార్గంలో భాగం కావడంతో భవిష్యత్తులో ముంపు ప్రమాదం తప్పదని స్థానికులు హెచ్చరిస్తున్నారు. ప్రస్తుతం ఈ గెడ్డ భూముల విలువ రూ.20 కోట్లకు పైగా ఉంటుందని గ్రామస్తులు చెబుతున్నారు. పేదలు 100 గజాల్లో ఇల్లు కట్టుకుంటే ఆఘమేఘాల మీద వాలిపోయే అధికారులు బడా బాబులు రూ.కోట్ల విలువైన ప్రభుత్వ గెడ్డలను ఆక్రమించినా పట్టించుకోవడం లేదని రైతులు ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు. ఈ ఆక్రమణను అధికారులు తక్షణమే పరిశీలించి, గెడ్డవాగులను రక్షించి, ముంపు సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

కబ్జాకు గురవుతున్న రామవరంలోని గెడ్డ ప్రాంతం

నేరాలు ఘోరాలు

రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి

ప్రజాశక్తి - ఆనందపురం : ఆనందపురం మండలం పెద్దిపాలెం జాతీయ రహదారిలో జరిగిన ప్రమాదంలో ఒక మహిళ మృతిచెందారు. పోలీసుల కథనం ప్రకారం, కొమ్మాది గ్రామానికి చెందిన కంప సన్యాసమ్మ (36) భోగాపురంలోని తన పుట్టింటి నుండి ఉదయం 8 గంటల సమయంలో తిరిగి వస్తుండగా, పెద్దిపాలెం జాతీయ రహదారిలో గుర్తు తెలియని వాహనం ఢీకొట్టింది. దీంతో ఆమె అక్కడికక్కడే మృతి చెందారు. మృతురాలి భర్త కంప రామసూరి (40) ఫిర్యాదు మేరకు ఆనందపురం పోలీసులు కేసు నమోదుచేశారు. సిఐ చింత వాసునాయుడు ఆధ్వర్యంలో ఎస్ఐ జి.సంతోష్ కుమార్ దర్యాప్తు చేపట్టారు.

మందుగుండు సామగ్రి విక్రయిస్తున్న ఇద్దరిపై కేసు

ప్రజాశక్తి - ఆనందపురం : ఆనందపురం మండలంలో అక్రమంగా మందుగుండు సామగ్రి విక్రయిస్తున్న ఇద్దరిని పోలీసులు పట్టుకున్నారు. దీనికి సంబంధించి పోలీసుల కథనం ప్రకారం... మండలంలోని రెండు ప్రాంతాల్లో పోలీసులు ఆకస్మికంగా దాడులు నిర్వహించారు. దిబ్బడపాలెం గ్రామానికి చెందిన దాసరి గురయ్య (55) తన ఇంటి వద్ద తారాజువ్వలు తదితర మందుగుండు సామాగ్రి తయారు చేస్తున్నట్లు సమాచారం అందడంతో సిఐ వాసునాయుడు ఆదేశాల మేరకు ఎఎస్ఐ బాలమ నాయుడు సిబ్బందితో దాడులు చేశారు. శొంఠ్యాం ఎస్సి, బిసి కాలనీకి చెందిన చల్ల గుర్రమ్మ (40) లైసెన్స్ లేకుండా మందుగుండు సామాగ్రి తయారు చేస్తూ పట్టుబడింది. ఈ ఇద్దరిపై కేసులు నమోదు చేశారు. సిఐ వాసునాయుడు ఆధ్వర్యంలో ఎస్ఐ జి.సంతోష్‌కుమార్ దర్యాప్తు చేస్తున్నారు.

గన్ మిస్ ఫైర్ : సెక్యూరిటీ గార్డు మృతి

ప్రజాశక్తి -భీమునిపట్నం : స్థానిక ఐఎన్ఎస్ కళింగలో గన్ మిస్ ఫైర్ అయిన ఘటనలో గుంటూరుకు చెందిన బాజీ షేక్ (44) సెక్యూరిటీ గార్డు మృతి చెందినట్లు పోలీసులు శనివారం తెలిపారు.సంబంధిత గన్‌ను సీజ్ చేసిన పోలీసులు, మృత దేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. సిఐ బి.తిరుమలరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

చినముషిడివాడలో కార్డన్ సెర్చ్

ప్రజాశక్తి-పెందుర్తి : జివిఎంసి 96వ వార్డు పరిధి జెఎన్ఎన్‌యుఆర్ఎమ్ కాలనీ, చినముషిడివాడ కాలనీలో ఇన్‌స్పెక్టర్ కెవి.సతీష్‌కుమార్ ఆధ్వర్యాన శనివారం కార్డన్ సెర్చ్ నిర్వహించారు. సరిగా రిజిస్ట్రేషన్ పత్రాలు లేని 12 వాహనాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. బెల్ట్ షాప్ నడుపుతున్న వ్యక్తిని పట్టుకుని, 8 మద్యం సీసాలను స్వాధీనం చేశారు. ఈ సందర్భంగా ఇన్‌స్పెక్టర్ సతీష్‌కుమార్ మాట్లాడుతూ, ఈ ప్రాంతంలో ఎటువంటి అసాంఘిక, నేరాత్మక కార్యకలాపాలు గమనించినా వెంటనే పెందుర్తి పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని కోరారు. సమాచారం అందించే వ్యక్తుల వివరాలను గోప్యంగా ఉంచుతామని ప్రజలకు భరోసా ఇచ్చారు.

కనకారావుకు కలాం వరల్డ్ రికార్డు పురస్కారం

ప్రజాశక్తి -మధురవాడ : పిఎం.పాలెం ప్రాంతానికి చెందిన మార్షల్ ఆర్ట్స్ శిక్షకులైన పెదిరెడ్ల కనకారావు కలాం వరల్డ్ రికార్డును దక్కించుకున్నారు. మార్షల్‌ఆర్ట్స్ ప్రధానమైన 'పంచ్' విభాగంలో కేవలం 2 నిమిషాల్లో 730 పంచ్‌లను రెండు చేతులతో గాల్లోకి కిక్ చేసిన వీడియోను కలాం వరల్డ్ రికార్డు సంస్థ గుర్తించి చెన్నైలో అవార్డును సంస్థ సీఈవో కె.తంగదురాయి చేతులమీదుగా అందించారు. గతంలో ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్, ఆసియా బుక్ ఆఫ్ రికార్డ్స్, ఇంటర్నేషనల్ బుక్ ఆఫ్ రికార్డ్స్ వచ్చాయని కనకారావు తెలిపారు. హనీషాజయవర్ధిని, పిళ్లా లక్ష్మీనారాయణ, సత్యపాత్రుడులకు ఇండియన్ బుక్ ఆఫ్ రికార్డ్స్ వచ్చాయని ఆయన పేర్కొన్నారు.

రాజకీయ నేతలతో సమావేశం

ప్రజాశక్తి- వేపగుంట : పెందుర్తి మండలంలోని అన్ని రాజకీయ పార్టీల నాయకులతో అసిస్టెంట్ ఎలక్ట్రోరల్ రిజిస్ట్రేషన్ అధికారి, తహశీల్దార్ శనివారం సమావేశమయ్యారు. ప్రతి నెలా సమావేశంలో భాగంగానే ఓటరు నమోదు, ఎన్నికల కమిషన్ నియమ నిబంధనలను వివరించారు.

అధ్వానంగా రహదారులు

గోతులు ఏర్పడిన ఆటోనగర్ డి-బ్లాక్ రోడ్డు

ప్రజాశక్తి -గాజువాక : గాజువాక ఆటోనగర్ డి, ఈ బ్లాకుల్లో భారీ వాహనాల రాకపోకలతో రహదారులు అధ్వానంగా తయారయ్యాయి. గుంతలుగా మారడంతో వాహనదారులు, కార్మికులు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రాత్రి సమయంలో కార్మికులు కంపెనీ నుండి బయటకు వచ్చి, వెళ్లేటప్పుడు గుంతలు కనిపించక వాటిల్లో పడి ప్రమాదాలకు గురవుతున్నారు. ఈ రెండు బ్లాకుల్లో నెల రోజులుగా విద్యుత్ లేక రాత్రుళ్లు చీకటి మయంగా ఉంటున్నాయి. అధికారులు చర్యలు తీసుకోకపోవడం వల్ల సంబంధిత కాంట్రాక్టర్ ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఆటోనగర్ చీకటమయంగా ఉండటంతో రాత్రి సమయంలో కార్మికులు బిక్కుబిక్కుమంటూ విధులకు హాజరవుతున్నారు. ఒకపక్క గుంతల రోడ్లు, మరోపక్క చీకటితో కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి వీటిపై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

ఆనందపురం : ఆనందపురం డిల్లీ పబ్లిక్ స్కూల్ సమీపంలోని ప్రభుత్వ కాలనీల్లో రోడ్ల పరిస్థితి దారుణంగా మారుతోంది. వర్షాకాలం ప్రారంభమైనప్పటి నుండి చిన్నపాటి వానకే రోడ్లు చెరువుల్లా మారి వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. చిన్నపాటి చినుకులు పడినా రోడ్లు బురదమయమై, గోతులు ఏర్పడి తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. వాహనాలు నడపడం కష్టమవుతోంది. ఇంటికి చేరాలంటే కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సుమారు 300 కుటుంబాలు నివసిస్తున్న ఈ కాలనీలో ఎన్నో సార్లు సమస్యపై ఫిర్యాదులు చేసినప్పటికీ అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ రోడ్ల దుస్థితితో విద్యార్థులు, వృద్ధులు, మహిళలు తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఇప్పటికైనా అధికారులు చొరవ తీసుకుని రోడ్ల నిర్మాణం చేపట్టాలని కాలనీవాసులు కోరుతున్నారు.

బురదమయంగా ఉన్న రోడ్డు

రెండు పంచాయతీలకు స్వచ్ఛాంధ్ర అవార్డులు

ప్రజాశక్తి -భీమునిపట్నం : స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ 2025 ఏడాదికిగాను మండలంలోని టి.నగరపాలెం, తాటితూరు గ్రామపంచాయతీలను స్వచ్ఛాంధ్ర అవార్డులకు ఎంపిక చేసినట్లు ఎంపిడిఒ కెవి.నరసింహారావు, ఇఒపిఆర్‌డి కె.రమేష్‌నాయుడు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆయా పంచాయతీల సర్పంచులకు, కార్యదర్శులకు ఈ నెల 6వ తేదీన కలెక్టర్ చేతుల మీదుగా అవార్డులను ప్రదానం చేయనున్నట్లు తెలిపారు. ఉత్తమ సేవలు అందించినందుకు టి.నగరపాలెం గ్రామ పంచాయతీ పారిశుధ్య కార్మికుడు వేద సత్యనారాయణకు ఉత్తమ గ్రీన్ అంబాసిడర్ కేటగిరీ కింద కలెక్టర్ చేతుల మీదుగా అవార్డు ప్రదానం చేయనున్నట్లు తెలిపారు.

7న టిడిపి మండల కార్యవర్గ ప్రమాణ స్వీకారం

ప్రజాశక్తి- భీమునిపట్నం : ఇటీవల నియామకం జరిగిన టిడిపి మండల నూతన కార్యవర్గం ఈ నెల 7వ తేదీన మండలంలోని చిప్పాడలో ఉన్న శ్రీ సాయి బాబా మందిరం ప్రాంగణంలో ప్రమాణ స్వీకారం చేయనున్నట్లు పార్టీ అధ్యక్షులుగా నియమితులైన సరగడ అప్పారావు తెలిపారు. స్థానిక పార్టీ కార్యాలయంలో శనివారం పార్టీ మండల స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అప్పారావు మాట్లాడుతూ, ప్రమాణ స్వీకారోత్సవ సభలో స్థానిక ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా పాల్గొంటారని పేర్కొన్నారు. ఈ సభను జయప్రదం చేయాలని పార్టీ నాయకులు, కార్యకర్తలను కోరారు. ఈ సమావేశంలో జెడ్‌పిటిసి గాడు వెంకటప్పడు, నాయకులు డిఎన్.రాజు, జి.పరశురాం, ఎం.లక్ష్మణరావు, జి.ఎల్లయ్య, జివి.నారాయణ, గాడు తాతినాయుడు తదితరులు పాల్గొన్నారు.

IN THE HON'BLE COURT OF THE X ADDL. DISTRICT JUDGE cum M.A.C.T. AT: ANAKAPALLI
M.O.P. 103/2025

Between:
Sri Gorapalli Srinivas ... Petitioner
And:
Budireddy Rami Reddy & 2 others ... Respondents

NOTICE

To,
R-1: Sri Budireddy Rami Reddy, S/o. Appa Rao, Hindu, aged about 47 years, R/at Near Santoshimatha Temple, Tunglam Village, Gajuwaka, Visakhapatnam-26. (Driver of VAN bearing Reg. No. AP 31 TE 0136)

Please take notice that the above named petitioner herein has filed the above M.O.P. against you and other respondents for claiming compensation and the matter stands posted to **24-10-2025** for your appearance. You are hereby required to appear before the Hon'ble Court either in person or through duly instructed Advocate on **24-10-2025 at 10:30 A.M** in the above Court, failing which the matter will be heard and determined in your absence, exparte as per law.

(By Order of the Hon'ble Court)
M.A. PRASAD (Baji), A. RAMAKRISHNA, Advocates
Visakhapatnam, **Cell: 9246673639**

IN THE HON'BLE COURT OF THE II ADDITIONAL CIVIL JUDGE SENIOR DIVISION COURT AT VISAKHAPATNAM
I.P NO. 59/2023

Between
Sri. Vadlamoori Siva Prasad son of Late Satyanarayana, resident of MIG No.162,A-Zone Park Road, Back side to HP Petrol Bunk, Sujathanagar Visakhapatnam - 530051. ....Petitioners
And
Sri Lakshmi Srinivasa Enterprises Prop: **Sri. Singampalli Venkata Rao** and 10 others ....Defendants

NOTICE

To
R2. K K Steel Prop: Sri. Tamada Srinivasa Rao S/o Krishna Murthy, resident of D.No.5-509,SG Nagar, Old Dairyfarm Center, Visakhapatnam-530040.
R9. Sri.Gaddaih Ganesh S/o Subba Rao, resident of Baji Junction, Gopalapatnam, Visakhapatnam-531127.
R10. Sri. Leela Enterprises Prop: Leela S/o Narayana Rao, resident of Cheemalpilli village, Sabbavaram Mandalam, Visakhapatnam-531035.

Please take notice that the above named Petitioner has instituted the above FCOP for Divorce against you and the same stands posted to **09-10-2025** at 10.30AM for your appearance. On that day you are personally or through Advocate attend before the Honourable court at 10.30AM failing which the matter will be heard and determined in your absence exparte as per law.

A.N. MURALI KRISHNA, Advocate
Visakhapatnam, Mobile No. 9247102889

IN THE HON'BLE COURT OF THE V ADDL. CIVIL JUDGE (JUNIOR DIVISION) AT: VISAKHAPATNAM
O.S.1775/2022

Between:
UNION BANK OF INDIA, (e-Andhra Bank) **Muralinagar Branch,** Visakhapatnam, Rep. by its Branch Manager ... Plaintiff
And:
AGA Mohammad Jaffar Khoyee ... Defendant

SUMMONS

To, **The Defendant**:
AGA Mohammad Jaffar Khoyee, S/o. Mohammad Baqar Khoyee, Muslim aged 37 years, R/at D.No.20-100-70, Asipapavari Street, Jama Masjid, Changalaraopeta, Visakhapatnam-530001.

Please take notice that the above O.S.1775/2022 filed by the plaintiff against you for recovery of an amount of **Rs.7,00,324/-.** The above matter stands posted to **16-10-2025** for your appearance. You are hereby summoned to appear either in person or through an Advocate before the Hon'ble Court of 5th Addl. Civil Judge (Junior Division), Visakhapatnam at **10:30 A.M.** on **16-10-2025,** failing which the matter will be decided exparte in your absence.

(By Order of the Hon'ble Court)
V. RAMANA, Advocate
Visakhapatnam, **Cell: 91772 75697.**

ప్రకటన

మా క్లయింటు అయిన విశాఖపట్నం జిల్లా, పాయకరావుపేట మండలం, పాయకరావుపేట గ్రామం, గవరవీధి, డోర్.నెం.3-65/1 రు కాపురస్తులు అయిన **యల్లపు బాబురావు గారి కుమారుడు యల్లపు వెంకట సతీష్ గారు** మాకు ఇచ్చిన సంజాయిషీపై యావన్మందికి తెలియజేయునది ఏమనగా.

మా క్లయింటు అయిన యల్లపు వెంకట సతీష్ గారు వారి ఆస్తి అనగా విశాఖపట్నం జిల్లా, నక్కపల్లి స.రి, పాయకరావుపేట మండలం, పాయకరావుపేట పంచాయితీ, పాయకరావుపేట గ్రామం తాలూకు పాత సర్వే నెం.70/1రు, కొత్త సర్వే నెం.70/1ఎరు మరియు స.నెం.75/2రు దాఖలా 15వ వార్డు, బైపాస్ రోడ్డు ఏరియా, డోర్.నెం.15-110రుకు సమీపమున గల య.4.91ట్లు భూమిని యిండ్ల స్థలములుగా మార్చి శ్రీ చక్కా సూర్యనారాయణ నగర్ అను పేరుతో పాయకరావుపేట పంచాయితీ వారిచే పి.ఆర్.నెం. 362/2005రు, బి.ఎ.నెం.275/1-11-2005 లేఅవుటు కాబడిన ప్లాను దాఖలా ప్లాట్లులో ప్లాటు నెం.96రు తాలూకు చ॥గ॥191.11లు లేక చ॥మీ॥160.34లు స్థలము అందలి ప్లాను ప్రకారం చ॥అ॥1080లు ప్లింత్ ఏరియాలో నూతనముగా నిర్మించబడిన ఆర్.సి.సి.రూఫ్ డాబా ఇంటికి సంబందించిన ఒరిజనల్ లింకు **క్రియదస్తావేజు ది.15-04-2006, డాక్యూమెంట్ నెం.1801/2006ను** పాయకరావుపేట లో ఉన్న జిరాక్స్ షాప్‌లో జిరాక్స్ తీసుకుని మా ఇంటికి వెళ్తున్న సమయంలో మార్గ మధ్యలో పడిపోయినది. ఎంత వెతికినా కనిపించలేదు.

కావున పైన ఉదహరించిన విషయమును గమనించి మా క్లయింటు తాలూకు ఒరిజనల్ లింకు క్రియదస్తావేజు ది.15-04-2005, డాక్యూమెంట్ నెం.1801/2006 ఎవరికైననూ దొరికిన యెడల ఈరోజు నుండి 7 పని దినములలోగా పైన ఉదహరించిన మా క్లయింటు అడ్రస్‌కు లేక మాకు కానీ తెచ్చి ఇచ్చినచో తగు రీతిని బహుమతిని పొందగలరు.

వక్కలంక సత్యనారాయణమూర్తి
M(T).రాజశ్రీ, T.S. రత్నాకర్, అడ్వకేట్స్,
డో.నెం.7-9-29/a, సాంబమూర్తి వీధి, రామారావుపేట, కాకినాడ.సెల్: 98490 12112

ఆక్రమణను తొలగిస్తున్న రెవెన్యూ అధికారులు

ఆక్రమణ తొలగింపు

ప్రజాశక్తి-పెందుర్తి : చినముసిడివాడ దరి సర్వే నెంబర్ 113లో ఆక్రమణను శనివారం రెవెన్యూ అధికారులు తొలగించారు. ఈ సందర్భంగా ఆర్ఐ ప్రసన్నలక్ష్మి మాట్లాడుతూ, ప్రభుత్వ స్థలంలో నిర్మించిన రేకుల షెడ్డును తహశీల్దార్ ఆదేశాల మేరకు తొలగించామని చెప్పారు. ప్రభుత్వ స్థలాల్లో నిర్మాణాలు చేపడితే ఎప్పటికప్పుడు తొలగిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో విఆర్ఒలు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

సర్వేనెంబర్ 109/2కి ఆనుకుని ఉన్న ప్రభుత్వ స్థలంలో నిర్మాణాలు జరుగుతున్నాయని పత్రికల్లో కథనాలు వస్తున్నా వాటి జోలికి ఎందుకు వెళ్లడం లేదని పలువురు ప్రశ్నిస్తున్నారు.

వైభవంగా అప్పన్న నిత్య కల్యాణం

ప్రజాశక్తి- వేపగుంట : సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీనరసింహ స్వామి నిత్య కల్యాణం వైభవంగా నిర్వహించారు. ఆర్జిత సేవల్లో భాగంగా అర్చక స్వాములు ఉత్సవమూర్తి గోవిందరాజస్వామి ఉభయ దేవేరులతో మండపంలో అధిష్టింపజేశారు. భక్తుల, గోత్రనామాలతో సంకల్పం చెప్పి పాంచరాత్రాగమశాస్త్రం విధానంలో విశ్వక్సేనారాధన, పుణ్యాహవచనాలతో కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. కంకణధారణ, నూతన యజ్ఞోపవీత సమర్పణ, జీలకర్ర, బెల్లం, మాంగళ్యధారణ, తలంబ్రాల ప్రక్రియలను కమనీయంగా జరిపించారు. మంత్రపుష్పం, మంగళ శాసనాల తర్వాత భక్తులకు వేదాశీర్వచనాలు, శేషవస్త్రాలు, ప్రసాదాలను అందజేశారు. అనంతరం స్వామివారి అంతరాలయ దర్శనం కల్పించారు.

41 వేలకుపైగా భక్తుల దర్శనం

శ్రీ వరాహ లక్ష్మీ నృసింహ స్వామిని శనివారం 41 వేల మందికి పైగా దర్శించుకున్నట్లు ఆలయ వర్గాలు వెల్లడించాయి. భక్తుల దర్శనాల ద్వారా శనివారం మొత్తం రూ.30,98,300 ఆదాయం వచ్చినట్లు అధికారులు పేర్కొన్నారు. రూ.300 అతి శీఘ్ర దర్శనం టిక్కెట్లు 7,036 అమ్ముడవ్వగా, దీని ద్వారా రూ.21,10,800, రూ.100 శీఘ్ర దర్శనం టిక్కెట్లు 9,875 అమ్ముడవ్వగా, వాటి ద్వారా రూ. 9,87,500 ఆదాయం వచ్చినట్లు వివరించారు. రుసుముతో కూడిన దర్శనాలు కాకుండా, సుమారు 25 వేల మంది ఉచితంగా దర్శించుకున్నారని పేర్కొన్నారు. ప్రసాదాల విక్రయాల ద్వారా ఆలయానికి మొత్తం రూ.13,20,000 లభించినట్లు తెలిపారు. 7,000 మందికిపైగా భక్తులు నిత్యాన్న ప్రసాదాన్ని స్వీకరించినట్లు సహాయ కార్యనిర్వహణాధికారి వాడ్రేవు రమణమూర్తి తెలిపారు.

భక్తుల భారీ రద్దీని దృష్టిలో ఉంచుకుని దేవస్థానం కార్యనిర్వహణాధికారి వేండ్ర త్రినాథరావు ఆదేశాల మేరకు, ఆలయ ఎఇఒ తిరుమలేశ్వరరావు పర్యవేక్షణలో ఆలయ సిబ్బంది విశేష ఏర్పాట్లుచేశారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఇంజినీరింగ్ అధికారులు తాగునీరు, క్యూలైన్ షెల్టర్లు, వైద్యసహాయం, భద్రతా చర్యలు, అనౌన్స్‌మెంట్ వ్యవస్థలు వంటి అన్ని సదుపాయాలు సమకూర్చారు.

స్వచ్ఛభారత్ జీవన విధానం కావాలి

ప్రజాశక్తి -ములగాడ : స్వచ్ఛభారత్ ఒక కార్యక్రమం కాదని, అది ఒక జీవన విధానం అని ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ పెట్రోలియం అండ్ ఎనర్జీ ఇన్‌ఛార్జి డైరెక్టర్ ఆచార్య కె.విజయ్‌కుమార్ పేర్కొన్నారు. డాబా గార్డెన్స్‌లోని ప్రేమ సమాజం సెమినార్ హాల్లో "స్వచ్ఛతా హీ సేవ" కార్యక్రమాల ముగింపు సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా ప్రసంగించారు. స్వచ్ఛభారత్‌ను ప్రతి ఒక్కరు తమ జీవితంలో భాగం చేసుకోవాలన్నారు. స్వచ్ఛభారతావనిని ప్రపంచానికి అందివ్వడమే పూజ్య బాపూజీకి మనం ఇచ్చే నివాళి అని పేర్కొన్నారు. జాతీయ సేవా పథకం జిల్లా నోడల్ అధికారి ఇపిఎస్.భాగ్యలక్ష్మి మాట్లాడుతూ, స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా ప్రేమ సమాజం వంటి స్వచ్ఛంద సంస్థలకు ఐఐపిఇ సంస్థ డస్ట్ బిన్‌లను అందించడం, వివిధ కళాశాలల విద్యార్థులను చైతన్యవంతులను చేయడం ఎంతో ప్రశంసనీయమని అన్నారు. అనంతరం ఐఐపిఇ స్వచ్ఛభారత్ నోడల్ అధికారి ఆచార్య మురళీకృష్ణ చేతుల మీదుగా ప్రేమ సమాజంలోని వృద్ధులకు, చిన్నారులకు పండ్లను పంపిణీ చేశారు. అంతకుముందు మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి, అంజలి ఘటించారు. కార్యక్రమంలో ప్రేమ సమాజం కార్యదర్శి మోహనరావు, ఐఐపిఇ సిబ్బంది, జాతీయ సేవా పథక ప్రోగ్రాం అధికారి వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

దోబీ ఘాట్ స్థలాల ఆక్రమణలు అరికట్టాలి

ప్రజాశక్తి- మాధవధార : రజకుల దోబీఘాట్ స్థలాల ఆక్రమణలను అరికట్టించాలని ఎపి రజక వృత్తిదారుల సంఘం జిల్లా కార్యదర్శి మల్లేశ్వరపు ఈశ్వరరావు డిమాండ్ చేశారు. ఎపి రజక వృత్తిదారుల సంఘం సమావేశంలో కంచరపాలెంలోని సిఐటియు కార్యాలయంలో శనివారం నిర్వహించారు. పొట్లాడ అప్పారావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఈశ్వరరావు మాట్లాడుతూ, రజకులు నివసించుటకు పక్కా ఇల్లు, వృత్తి చేయుటకు స్థలాలు, దోబీఘాట్లు లేవన్నారు. నగరంలో కొన్నిచోట్ల రజకులు వృత్తి చేయుటకు దోబీఘాట్లను ప్రభుత్వం నిర్మించినప్పటికీ అవి శిథిలావస్థకు చేరుకున్నాయని, వాటికి మరమ్మతులు చేయాలని, ఉచిత కరెంటు, కుండీలు, షెడ్లు, పైపులైను నిర్మించాలని కోరారు. వేపగుంట, నాయుడుతోట, ప్రహ్లాదపురం, శ్రీనివాసనగర్, సీతంపేట, అప్పన్నకాలనీ, మింది, వినాయకనగర్ ప్రాంతాల్లో రజకుల దోబీఘాట్లు స్థలాలు ఆక్రమణలకు గురవుతున్నాయని ఆవేదన వ్యక్తంచేశారు. వృత్తి స్థలాలను ఆక్రమించిన వారిపై రెవెన్యూ అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. అధికార పార్టీలకు చెందిన నాయకులు రజకుల దోబీఘాట్లు స్థలాలను ఆక్రమిస్తున్నారని తెలిపారు. ఎన్నికల ముందు కూటమి రజకులకు కూటమి నాయకులు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయండంలేదన్నారు. రజకులకు సామాజిక రక్షణ చట్టం చేయాలని, 50 సంవత్సరాలు పైబడిన వారి కుటుంబానికి పెన్షన్ మంజూరు చేయాలని, ప్రభుత్వ ఆసుపత్రిలో, ప్రభుత్వ రంగ సంస్థల్లో ఖాళీగా ఉన్న దోబీ పోస్టులను రజకులచే భర్తీ చేయాలని, రజకుల లాండ్రీలకు రుణాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. రజక సంఘం గౌరవాధ్యక్షులు పొట్లాడ సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ, గోపాలపట్నం రజక వృత్తిదారులకు జిఒ 296 ప్రకారం గతంలో ఇచ్చిన ఇళ్ల పట్టాలకు రిజిస్ట్రేషన్ సౌకర్యం కల్పించాలని, వృత్తి స్థలాలకు రక్షణ కల్పించాలని, దోబీఘాట్లు నిర్మించాలని డిమాండ్‌చేశారు. ఈ కార్యక్రమంలో కె.అప్పలరాజు, ఎస్.అప్పారావు, బి.రామకృష్ణ, కె.కనకరాజు, కె.రాము, ఎ.పట్టాభి, ఆర్.అప్పారావు, కె.సోమినాయుడు తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఈశ్వరరావు

గురుకుల పాఠశాలను సందర్శించిన డిఎంహెచ్ఒ

గురుకుల పాఠశాలలో విద్యార్థులతో మాట్లాడుతున్న డిఎంహెచ్ఒ

ప్రజాశక్తి-సీతమ్మధార : మేఘాద్రిపేటలోని డాక్టర్ బిఆర్.అంబేద్కర్ గురుకుల పాఠశాలను జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ పి.జగదీశ్వరరావు సందర్శించారు. పాఠశాలలో సిక్ రూమ్‌ను, సిక్ రిజిస్టర్, మందులు, లాజిస్టిక్స్‌ను పరిశీలించారు. తదుపరి విద్యార్థులతో మాట్లాడి వ్యక్తిగత పరిశుభ్రత, కాలానుగుణ వ్యాధులపై అవగాహన కల్పించారు. విద్యార్థుల ఆరోగ్యస్థితిని నిశితంగా పర్యవేక్షించాలని, ఏదైనా వైద్య సహాయం కోసం ముత్యమాంబకాలనీ పట్టణ ఆరోగ్య కేంద్రంతో సమన్వయం చేసుకోవాలని ప్రిన్సిపల్, సిబ్బందికి సూచించారు. వంటగది, డైనింగ్ హాల్ చుట్టూ ఉన్న పొదలను తొలగించాలని సూచించారు. విద్యార్థులకు రక్షిత నీటిని అందించాలని సూచించారు. ఈ సందర్శనలో జిల్లా ఎపిడిమిక్ సిబ్బంది, జిల్లా మలేరియా సిబ్బంది, డాక్టర్ బిఆర్. అంబేద్కర్ గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ , సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

గీతం నూతన వైద్యవిద్యార్థులకు వైట్‌కోట్ ఉత్సవం

గీతం వైట్‌కోట్ ఉత్సవంలో పాల్గొన్న అతిథులు

ప్రజాశక్తి-మధురవాడ : గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ రీసెర్చి (జిమ్సర్) వైద్య కళాశాలలో 2025 బ్యాచ్ నూతన ఎంబిబిఎస్ విద్యార్థులకు 'వైట్‌కోట్ ధారణ" ఉత్సవాన్ని శనివారం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డాక్టర్ ఎన్‌టిఆర్.ఆరోగ్య విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ డాక్టర్ వి.రాధికరెడ్డి హాజరై మాట్లాడుతూ, వైద్యరంగం గణనీయమైన మార్పులకు గురవుతోందని, అందుకు తగిన విధంగా జాతీయ వైద్య మండలి సంస్కరణలను తీసుకొచ్చిందని తెలిపారు. వైద్య విద్యార్థులు గ్రంథాలతో పాటు రోగిని, రోగ లక్షణాలను చదవడం నేర్చుకోవాలని, కమ్యూనికేషన్ నైపుణ్యాలను కలిగి ఉండాలని సూచించారు. నిరంతర సాధన, మానవత విలువలు, సమాజం పట్ల బాధ్యత ఉంటే వైద్య వృత్తిలో అగ్రస్థానానికి చేరవచ్చని పేర్కొన్నారు. ప్రముఖ ఆంకాలజి నిపుణుడు డాక్టర్ డి.రఘునాధరావు మాట్లాడుతూ, వైద్యరంగంలో కృత్రిమ మేధ పరిజ్ఞానం రానున్న రోజులలో కీలక భూమిక వహించనున్నదని తెలిపారు. వృత్తి నైపుణ్యం, మానవ సంబంధాలు, రోగ లక్షణాలను విశ్లేషించి రోగికి మానసికంగా ధైర్యం చెబుతూ వైద్యులు అందించే చికిత్సకు ప్రత్యామ్నాయం లేదన్నారు. ఒత్తిడికి లోనవకుండా వైద్య విద్యార్థులు వృత్తిలోని నైపుణ్యాలను పెంచుకోవాలని సూచించారు. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం ప్రో-వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వై.గౌతమ్‌రావు మాట్లాడుతూ, గీతం ప్రతిభ స్కాలర్‌షిప్‌లను అధిక శాతం మంది విద్యార్థులు ఉపయోగించుకుని ఈ ఏడాది ప్రవేశాలు పొందారాని వెల్లడించారు. వైద్య వృత్తిలోకి ప్రవేశించే వారు నిరంతర విద్యార్థిగా ఉండాలని, విలువలకు ప్రాధాన్యత ఇవ్వాలని, రోగుల పట్ల బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. జిమ్సర్ ప్రో వైస్ ఛాన్సలర్ డాక్టర్ బి.గీతాంజలి మాట్లాడుతూ, వైద్య విద్యార్థులు తెల్లకోటు ప్రాధాన్యతను అర్థం చేసుకొని విలువలతో వృత్తిలో ఎదగాలన్నారు.

జిమ్సర్ వైద్య కళాశాల డీన్ డాక్టర్ ఎస్‌పి.రావు మాట్లాడుతూ, దేశంలోని 22 రాష్ట్రాలకు చెందిన విద్యార్థులు ప్రస్తుత విద్యాసంవత్సరంలో గీతం వైద్య కళాశాలో ప్రవేశం పొందారని తెలిపారు. విద్యార్థులలో నైపుణ్యాలను పెంచడానికి స్కిల్ ల్యాబ్ ప్రారంభించామని వెల్లడించారు. గీతం వైద్య కళాశాల, ఆసుపత్రిలో 15 సూపర్ స్పెషాలిటి విభాగాల ద్వారా దాదాపు 400 మంది వైద్య నిపుణులు, 500 మంది నర్సింగ్ సిబ్బంది నిరంతరం వైద్య సేవలు అందిస్తున్నారని, ఏటా 4 లక్షల మంది ప్రజలు ఉత్తరాంధ్ర జిల్లాల నుంచి గీతం ఆసుపత్రి సేవలు పొందుతున్నారని తెలిపారు. గీతం పరిధిలోని 15 వేల మంది ప్రజలను వైద్య విద్యార్థులు దత్తతకు స్వీకరించి వారి ఆరోగ్యాన్ని అనుక్షణం పర్యవేక్షిస్తున్నారని వెల్లడించారు.

గీతం అసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వివిఎల్.నరసింహరావు పాల్గొని విద్యార్థులతో వైద్య వత్తి పట్ల నిబద్ధతతో, విలువలతో వ్యవహరిస్తామని ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం నూతనంగా ప్రవేశం పొందిన వైద్య విద్యార్థులకు అతిథుల చేతుల మీదుగా తెల్లకోటును అందజేశారు. వైద్య వృత్తిలో రాణించాలంటే అంకితభావంతో పాటు సామాజిక బాధ్యతతో ఎదగాలని, స్వీయ ప్రతిభను పెంచుకోవాలని, కృత్రిమ మేధ వంటి సాంకేతికను ఉపయోగించుకోవాలని నూతన విద్యార్థులకు వైద్య నిపుణులు సూచించారు. కార్యక్రమంలో వివిధ రాష్ట్రాల నుంచి విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

విరిగి పక్కకు వంగిన స్తంభం

ప్రమాదకరంగా విద్యుత్ స్తంభం

ప్రజాశక్తి -గాజువాక : రోడ్లు వేస్తున్నామని, రోడ్డుపై షాపులు తొలగింపు పేరుతో ఎక్కడబడితే అక్కడ గోతులు జివిఎంసి గాజువాక జోన్ అధికారులు తవ్వకాలు చేపట్టారు. జగ్గు సెంటర్లో పది రోజుల క్రితం కాలువల పేరుతో రోడ్లను తవ్వారు. తర్వాత వాటిని పూడ్చకపోవడంతో అక్కడ ఉన్న విద్యుత్ స్తంభం విరిగి కూలడానికి సిద్ధంగా ఉంది. ఈ జంక్షన్ మీదుగా ప్రతిరోజు వేలాది మంది రాకపోకలు సాగిస్తారు. ఏ సమయంలో ఇది కూలుతుందోనని భయంతో ప్రజలు రాకపోకలు సాగిస్తున్నారు. సంబంధిత అధికారులు స్పందించి పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు.

ఆర్‌టిసిలో సహాయకుల నియామకానికి దరఖాస్తులు

ప్రజాశక్తి- మధురవాడ : ఎపిఎస్‌ఆర్‌టిసి మధురవాడ డిపో గ్యారేజీలో మెకానిక్ సహాయకులుగా తాత్కాలిక పద్ధతిలో పని చేయుటకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు డిపో మేనేజర్ దుర్గ ఓ ప్రకటన తెలిపారు. ఐటిఐలో ఏ ట్రేడ్‌లోనైనా శిక్షణ పొంది ఉండాలని పేర్కొన్నారు. సీనియర్ మెకానిక్స్ వద్ద సహాయకులుగా పని చేసేందుకు ఆసక్తి గల వారు మధురవాడ డిపోలో దరఖాస్తులు సమర్పించాలని తెలిపారు.

ప్రమాదకరంగా ఫ్లెక్సీలు

పట్టించుకోని జివిఎంసి, పోలీసు అధికారులు

అనకాపల్లి నెహ్రూచౌక్ జంక్షన్‌లో పెద్ద మొత్తంలో ఉన్న ఫ్లెక్సీలు

ప్రజాశక్తి-అనకాపల్లి రూరల్

అనకాపల్లి పట్టణంలో రోడ్లపై ఇష్టారాజ్యంగా ఫ్లెక్సీలు పెట్టేస్తున్నారు. ఇవి ప్రమాదకరంగా నిలుస్తున్నాయని పలువురు వాపోతున్నారు. ఎక్కడ పడితే అక్కడ, ఎవరికి తోచినట్లు వారు ఫ్లెక్సీలు పెట్టేస్తుండడం, ప్రధాన రహదారుల్లో విద్యుత్ స్తంభాలు, ట్రాఫిక్ సిగ్నల్స్ దగ్గర కూడా ఫ్లెక్సీలు వేలాడుతుండడంతో రాకపోకలకు ఇబ్బందిగా మారుతున్నాయి. ఇనుప ఊసలతో తయారు చేసిన స్టాండ్లు రహదారులను ఆక్రమించి ప్రమాదాలకు దారి తీస్తున్నాయంటే ఆశ్చర్యం లేదు.

పట్టణంలో ఫ్లెక్సీలు ఏర్పాటుపై నియంత్రణ లేకపోవడం, పోలీసుల పర్యవేక్షణ లేకపోవడంతో ఎవరు పడితే వారు ఫ్లెక్సీలు కడుతున్నారు. చిన్నా చితక వారు కూడా తమ ఉనికిని తెలియజేసుకోవడానికి ఓ రాజకీయ నాయకుడి ఫోటో పెట్టేసి ఫ్లెక్సీలు కట్టేస్తున్నారు. ఫ్లెక్సీతోనే సమాజంలో పెద్దమనిషిగా గుర్తింపు తెచ్చుకోవాలనే తాపత్రయం ఇతరులకు ఇబ్బందికరంగా నిలుస్తుందని గుర్తించడం లేదు. నిజానికి ఫ్లెక్సీలు కడితే పన్ను కట్టాలి. కానీ కాసుల కక్కుర్తితో జీవీఎంసీ అధికారులు కళ్లు మూసుకున్నారనే ప్రచారం వినిపిస్తోంది. ఈ నిర్లక్ష్యం మూలంగా రహదారులు ప్రమాదకరంగా మారుతున్నాయి. ఇప్పటికే కొన్ని చోట్ల ఫ్లెక్సీ స్టాండ్లు పడి వాహనదారులు గాయపడిన ఘటనలు లేకపోలేదు. కనీసం పోలీసులైనా కఠిన చర్యలు తీసుకుని ప్రజల ప్రాణాలకు ఇబ్బంది తలెత్తకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

ప్రాణాలకు ముప్పు

ఇనుప ఊసలతో కూడిన ఫ్లెక్సీలు కూడా రోడ్డుపై డివైడర్‌పై పెడుతున్నారు. ఎక్కడపడితే అక్కడ పెట్టే వాటితో అనుకోని ప్రమాదం జరిగితే ప్రాణాలకు ప్రమాదమే. వీటిపై అధికారులు పట్టించుకోవాలి.

- కోటి, డ్రైవర్, అనకాపల్లి

అనధికార ఫ్లెక్సీలు, హోర్డింగ్‌లు తొలగించాలి

అనకాపల్లి : పట్టణంలో ప్రమాదానికి కారణమవుతున్న అనధికార ఫ్లెక్సీలు, హోర్డింగులు, కటౌట్లను అధికారులు తక్షణమే తొలగించాలని సిద్ధార్థ సోషల్ సర్వీస్ అండ్ కల్చరల్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు బల్ల నాగభూషణం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. అనకాపల్లి పట్టణంలో ఎక్కడ చూసినా ఏ విధమైన అనుమతులు లేకుండా ఎవరికి వారు విచ్చలవిడిగా ఫ్లెక్సీలు, పెద్ద ఎత్తున హోర్డింగ్ ఏర్పాటు చేస్తున్నారని పేర్కొన్నారు. పోలీసు అధికారులు, జివిఎంసి అధికారులు స్పందించి వీటిపై చర్యలు తీసుకోవాలని కోరారు.

పశువులకు గర్భకోశ పరీక్షలు చేస్తున్న పశు వైద్య సిబ్బంది

ఉచిత పశువైద్య శిబిరం

ప్రజాశక్తి-కె.కోటపాడు : మండలంలోని పోతనవలస గ్రామంలో శనివారం రాష్ట్రీయ గోకుల్ మిషన్, జిల్లా పశు గణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఉచిత గర్భ కోశ చికిత్స వైద్య శిబిరం నిర్వహించారు. ఇందులో ముఖ్య అతిథిగా పాల్గొన్న విశాఖపట్నం జిల్లా పశు సంవర్ధక శాఖ డీడీ రెడ్డి నీలయ్య మాట్లాడుతూ ఆడ దూడలు మాత్రమే పుట్టేందుకు లింగ నిర్ధారణ వీర్యం అందుబాటులో ఉందని చెప్పారు. ఈ ఇంజక్షన్ గతంలో రూ.250 ఉండగా ప్రస్తుతం రూ.150కే చేయడం జరుగుతుందని చెప్పారు. కొరువాడ పశు వైద్య అధికారి సింహాచలం నాయుడు, చౌడువాడ పశువైద్య అధికారి సిహెచ్ ఎర్రునాయుడు సుమారు 100కి పైగా పశువులకు తనిఖీలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ పశు వైద్య అధికారి సౌజన్య, ఏహెచ్ఏలు హనుమంతు, సుధ, మంగ, గోపాలమిత్ర గోవిందా, ఓఎస్ దేముడు, గ్రామ సర్పంచి సిరికి రమణ రైతులు పాల్గొన్నారు.

తడి, పొడి చెత్తపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

తడి పొడి చెత్తపై అవగాహన ఉండాలి

ప్రజాశక్తి-బుచ్చయ్యపేట : తడి పొడి చెత్తపై ప్రజలకు అవగాహన ఉండాలని బుచ్చయ్యపేట డిప్యూటీ ఎంపిడీవో ఎంవీఎస్ లవరాజు అన్నారు. మండలంలోని దిబ్బిడిలో సర్పంచ్ పెదిరెడ్డి మాణిక్యం ఆధ్వర్యంలో తడి పొడి చెత్త సేకరణపై శనివారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు పారిశుధ్య సిబ్బందికి సహకరించాలన్నారు. పరిసరాలు పరిశుభ్రతతోనే ఆరోగ్యం లభిస్తుందని చెప్పారు. తడి పొడి చెత్త వేరువేరుగా నిర్దేశిత ప్రదేశాలలో వేయాలన్నారు. ఇంటి పరిసరాలలో నీరు నిల్వ లేకుండా చూసుకోవాలని సూచించారు.

ఎస్.రాయవరం : మండలంలోని పలు గ్రామాలలో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించినట్లు డిప్యూటీ ఎంపిడీఓ బంగారు సత్యనారాయణ తెలిపారు. శనివారం ఉదయం దార్లపూడి, గుమ్ములూరు, తిమ్మాపురం, ధర్మవరం గ్రామ పంచాయతీల్లో ఆయన పర్యటించారు. ప్రతి ఒక్కరూ తడి పొడి చెత్తలను వేరుచేసి పంచాయతీ పారిశుధ్య కార్మికులకు అందించాలని సూచించారు. సంపద తయారీ కేంద్రాలను సక్రమంగా నిర్వహించాలని పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు.

పోలీసుల వాహన తనిఖీలు

ప్రజాశక్తి-కశింకోట : స్థానిక సిఐ అల్లు స్వామి నాయుడు, ఎస్ఐ పి.మనోజ్ కుమార్ తమ సిబ్బందితో కసింకోట జంక్షన్‌లో శుక్రవారం రాత్రి వాహన తనిఖీలు చేపట్టారు. హెల్మెట్ లేకుండా బైక్ నడిపే వారికి, సీట్ బెల్ట్ లేకుండా కారులు నడిపే వారికి స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా జరిమానాలు విధించారు. వాహనాలు డ్రైవ్ చేసినప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి అవగాహన కల్పించారు. మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న వారికి చెకింగ్ చేశారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

వాహన తనిఖీలు చేస్తున్న పోలీసులు

ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలి

బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు

ప్రజాశక్తి-అనకాపల్లి : రాష్ట్ర ఫ్యాప్టో పిలుపుమేరకు ఉద్యోగ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ శనివారం పట్టణంలో నెహ్రూ చౌక్ జంక్షన్ నుంచి చిన్న నాలుగు రోడ్ల జంక్షన్ వరకు భారీ ఎత్తున బైక్ ర్యాలీ నిర్వహించారు. 4 డిఏలు తక్షణమే విడుదల చేయాలని, పిఆర్సి బకాయిలు, ఐఆర్ 30శాతం బకాయిలు విడుదల చేయాలని, 12వ పిఆర్సిని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయులను కేవలం బోధనకు మాత్రమే వినియోగించాలని, సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా అధ్యక్షురాలు వత్సవాయి శ్రీలక్ష్మి, జిల్లా ప్రధాన కార్యదర్శి గొంది చిన్నబ్బాయి, ఫ్యాప్టో నాయకులు బోయిన చిన్నారావు, కొణతాల గణేష్, ఆచంట రవి, ప్రకాష్, గణపతి, వై.శ్రీనివాసరావు, కిరీటి, రాము, అక్కునాయుడు, శివాజీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సమస్యలపై మండల సమావేశంలో నిలదీత

సమావేశంలో అధికారిని నిలదీస్తున్న సభ్యుడు

ప్రజాశక్తి-ఎస్.రాయవరం : స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి కేసు బోయిన వెంకటలక్ష్మి అధ్యక్షతన శనివారం జరిగిన మండల సర్వసభ్య సమావేశంలో పలు సమస్యలపై సభ్యులు అధికారులను నిలదీశారు. వరదలు వస్తే సోమదేవపల్లి గ్రామ పరిస్థితి ఏమిటని సభ్యులు అడిగిన ప్రశ్నకు ఇరిగేషన్ శాఖ ఏఇ సమాధానం ఇస్తూ సోము దేవునిపల్లి ఏటిగట్టు పటిష్టతకు ప్రభుత్వం రూ.7 కోట్లు మంజూరు చేసినట్లు తెలిపారు. ఇకపై ఈకేవైసీ ద్వారానే ఉపాధి హామీ జాబ్ కార్డు రావడం జరుగుతుందని, ప్రతి ఒక్కరూ ఈకేవైసీ చేయించుకోవాలని తహశీల్దారు సూచించారు. తిమ్మాపురం సచివాలయంలో పనిచేసేందుకు సిబ్బంది లేకపోవడం పట్ల ఆ గ్రామానికి చెందిన ఎంపిటీసీ, సర్పంచు అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. ఈ కార్యక్రమంలో తహశీల్దారు జె.రమేష్ బాబు, నాయకులు బొలిశెట్టి గోవిందరావు, ఈవోపీఆర్డీ సత్యనారాయణ, ఎంపిటీసీలు, సర్పంచులు, అధికారులు పాల్గొన్నారు.

పిడుగుపాటుకు వ్యక్తి మృతి

ప్రజాశక్తి-బుచ్చయ్యపేట : పిడుగు పడి వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలోని చిన్నమదిన గ్రామంలో శనివారం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన గ్రామానికి చెందిన సియ్యాద్రి అప్పలనాయుడు(54) శనివారం గేదెల మేపడానికి గ్రామ సమీపంలో వెళ్లాడు. గేదెల మేపుతుండగా సాయంత్రం ఐదు గంటల సమయంలో ఈదురు గాలులతో కూడిన వర్షం ప్రారంభమై అప్పలనాయుడుకు సమీపంలో పిడుగు పడింది. ఈ ఘటనా సంఘటనా స్థలంలోని అప్పలనాయుడు మృతి చెందాడు. దీంతో కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపించారు.

అప్పలనాయుడు (ఫైల్‌ఫోటో)

తృటిలో తప్పిన ఘోర రోడ్డు ప్రమాదం

ప్రజాశక్తి-ఎస్.రాయవరం : మండలంలో పెనుగొల్లు ధర్మవరం బ్రిడ్జి జాతీయరహదారిపై శనివారం ఘోర రోడ్డు ప్రమాదం తప్పింది. శనివారం మధ్యాహ్నం పెనుగొల్లు వరహానది వద్ద తునివైపు నుండి వైజాగ్ వైపు వెళ్తున్న కారును వెనక నుండి వస్తున్న లారీ ఢీ కొట్టడంతో కారు రివర్స్ తిరిగి నదిపై బ్రిడ్జి సైడ్ గోడలను ఢీ కొట్టింది. దీంతో సైడు గోడ కూలిపోయి సైడు వాల్స్‌పై కారు ఆగింది. దీంతో ఆ ప్రాంతంలో ట్రాఫిక్ స్తంభించింది. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు ట్రాఫిక్‌ను క్లియర్ చేశారు. కారు డ్రైవర్‌కు స్వల్ప గాయాలు కాగా, నక్కపల్లి ప్రభుత్వాసుపత్రికి తరలించి చికిత్స అందించారు.

అనాథాశ్రమానికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి-అచ్యుతాపురం : మండలంలోని నరేంద్రపురం గ్రామానికి చెందిన రావి శోభన్ బాబు నాగలక్ష్మి (ఎంపిటీసి) కుమారుడు దిలీప్‌కు సాఫ్ట్వేర్ ఉద్యోగం వచ్చిన నేపథ్యంలో ఆయన కొండకర్లలో ఇచ్ఛా ఫౌండేషన్‌లో అనాథ విద్యార్థులకు స్నాక్స్ అన్నదానం నిమిత్తం ఆర్థిక సాయాన్ని నిర్వాహకులకు శనివారం అందజేశారు. కార్యక్రమంలో రావి నాగేశ్వరరావు, సూర్య కుమారి, అనురాధ తదితరులు పాల్గొన్నారు.

అనాథ ఆశ్రమ పిల్లలకు సహాయం అందిస్తున్న దృశ్యం

ఫ్యాబ్రిక్ కంపెనీ ప్రారంభం

ప్రజాశక్తి-అనకాపల్లి : తనను నమ్ముకున్న వారికి ఉపాధి అండదండలు అందిస్తూ, వాళ్ల కుటుంబాల శ్రేయస్సు కోసం పనిచేస్తామని ప్రముఖ వ్యాపారవేత్త ముత్యాల వెంకటేశ్వరరావు (ఎంవిఆర్) అన్నారు. వడ్లపూడిలోని తమ సొంత స్థలంలో ఏర్పాటు చేసిన స్వస్తిక్ ఫ్యాబ్రిక్ (ట్రెండ్స్) కంపెనీని ఆయన పున:ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంవిఆర్ తన ఉద్యోగుల కుటుంబాల క్షేమసమాచారాలను అడిగి తెలుసుకున్నారు. ప్రతిఒక్కరు సమర్థవంతంగా పనిచేస్తూ, కంపెనీని అభివృద్ధికి కృషి చేయాలన్నారు. అనంతరం అందరికి మిఠాయిలు పంచిపెట్టారు. కార్యక్రమంలో కంపెనీ ఉద్యోగులు, ఎంవిఆర్ యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

కంపెనీ ప్రారంభ కార్యక్రమంలో పాల్గొన్న ఎంవిఆర్ తదితరులు

వైద్య సిబ్బందితో మాట్లాడుతున్న టాస్క్‌ఫోర్స్ బృందం సభ్యులు

ఆరోగ్య కేంద్రంలో టాస్క్‌ఫోర్స్ బృందం తనిఖీలు

ప్రజాశక్తి-మునగపాక : మండలంలోని పాటిపల్లి ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా టాస్క్ ఫోర్స్ బృందం శనివారం సందర్శించారు. కేంద్రంలో అందుతున్న రోజువారి సేవలను, మాతా శిశు సేవలు, వైద్య సేవలు అందుతున్న తీరును పరిశీలించారు. ఎన్‌హెచ్‌ఎం జిల్లా అధికారి కే.జగదీష్, జిల్లా గణాంక అధికారి ఏ రామచంద్రరావు, ఐడిఎస్పి డేటా మేనేజర్ జనార్ధన్ కేంద్రంలో తనిఖీలు నిర్వహించి సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సిహెచ్‌ఓ ఆర్ దేవకాంత, సూపర్వైజర్లు విఎస్ఎం లక్ష్మి, ఎం నాగేశ్వరరావు, ఎంఎల్‌హెచ్‌పిలు ఎం.యామిని, వి వినీల, బి దుర్గ, ఏఎన్ఎంలు కె.రమణి, పి.సుజాత, కే లక్ష్మి, కే మరిడమ్మ, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు

రామన్నపాలెంలో ట్రాన్స్ ఫార్మర్ ఏర్పాటు

ప్రజాశక్తి-అచ్యుతాపురం : మండలంలోని రామన్నపాలెం గ్రామంలో 63 కెవి విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ ఏర్పాటు చేసినట్లు విద్యుత్‌శాఖ ఏఈ ఎం.శ్రీనివాసరావు తెలిపారు. నూతన ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటుతో లోవోల్టేజీ సమస్య పరిష్కారం అవుతుందని పేర్కొన్నారు.

మాట్లాడుతున్న ఎంపిడిఒ పద్మజ

పలు అభివృద్ధి పనులకు ఆమోదం

ప్రజాశక్తి-సబ్బవరం : మండల కేంద్రం సబ్బవరం మేజర్ పంచాయితీలో జరిగిన గ్రామసభలో పలు అభివృద్ధి పనులకు ఆమోదం చేసినట్లు స్థానిక ఎంపీడీఓ పి.పద్మజ తెలిపారు. సర్పంచ్ దెడ్డెం ప్రసాదరావు అధ్యక్షతన జరిగిన గ్రామసభకు ఎంపిడిఒ ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు. ఉపాధి హామీ పథకంలో పంచాయితీలోని పలు అభివృద్ధి పనులకు పాలక మండలి సమక్షంలో ఆమోదించినట్లు పేర్కొన్నారు. ఎసిటిఓ అనురాధ ప్రభుత్వం తగ్గించిన జిఎస్‌టిపై పంచాయితీ పాలక మండలి సభ్యులకు, గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీఓ చైతన్య, సెక్రటరీ వైవి. రాజేశ్వరరావు, వార్డు సభ్యులు పోతల కనకరాజు, పల్లా తాతారావు, పల్లా కృష్ణ, కొల్లి కృష్ణ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మోసయ్యపేటలో పారిశుధ్య పనులు

ప్రజాశక్తి-అచ్యుతాపురం : మండలంలోని మోసయ్యపేట గ్రామంలో శనివారం పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టారు. రహదారులపై పేరుకుపోయిన చెత్తాచెదారం, వ్యర్ధ పదార్థాలను శుభ్రం చేసి ట్రాక్టర్‌పై దూర ప్రాంతానికి తరలించారు. మురుగునీరు ప్రవాహానికి అడ్డంగా నిలిచిన రాళ్ల రప్పలను జెసిబి సహాయంతో తొలగించారు. కాలువ పనులు శుభ్రం పరచడంతో మురుగనీరు ప్రవాహం కొనసాగింది. అధికారులు ప్రజాప్రతినిధులు పనులను పర్యవేక్షించారు.

చెత్త తొలగిస్తున్న పారిశుద్ధ్య కార్మికులు

ఆటో డ్రైవర్లకు అండగా ఉన్నాం

స్పీకర్ అయ్యన్నపాత్రుడు, మంత్రులు డోలా, కొల్లు

ప్రజాశక్తి- విలేకర్ల యంత్రాంగం

కూటమి ప్రభుత్వం ఆటో డ్రైవర్లకు అండగా నిలిచిందని శాసన సభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు, మంత్రులు బాల వీరాంజనేయ స్వామి, కొల్లు రవీంద్ర అన్నారు. విశాఖ, అనకాపల్లి జిల్లాల్లో శనివారం నిర్వహించిన 'ఆటో డ్రైవర్ల సేవలో' కార్యక్రమంలో వారు పాల్గొన్నారు.

ఆటో డ్రైవర్లకు చెక్కు అందజేస్తున్న రాష్ట్ర మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి

ఎంవిపి.కాలనీ : 'ఆటో డ్రైవర్ల సేవలో' కార్యక్రమం కింద విశాఖ జిల్లాలో 22 వేలా 955 మంది డ్రైవర్లకు రూ.34 కోట్లా 43 లక్షల లబ్ధి చేకూరిందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి, జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి డాక్టర్ డోలా బాల వీరాంజనేయ స్వామి వెల్లడించారు. విశాఖలోని చిల్డ్రన్స్ ఎరీనాలో జరిగిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. తొలుత విశాఖ తూర్పు ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణ బాబు, జిల్లా కలెక్టర్ ఎంఎన్.హరేంధిర ప్రసాద్‌లతో కలిసి సర్క్యూట్ గెస్ట్ హౌస్ నుంచి ఆటోలో చిల్డ్రన్స్ ఎరీనాకు చేరుకున్నారు. తాజా పథకం కింద ప్రతి ఆటో డ్రైవర్‌కు ఏడాదికి ప్రభుత్వం రూ.15 వేలు చొప్పున అందిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు, బిసి కార్పొరేషన్ డైరెక్టర్ ప్రసాద్, డిప్యూటీ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

గాజువాక : గాజువాకలో ఆటో డ్రైవర్లకు ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు చెక్కులను అందించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కోన తాతారావు, రాజాన రామారావు, రౌతు శ్రీనివాస్ పాల్గొన్నారు.

సీతమ్మధార : ఉత్తర నియోజకవర్గం పరిధి మాధవధారలోని మాధవస్వామి కల్యాణ మండపం వద్ద నిర్వహించిన కార్యక్రమంలో 2,562 ఆటో డ్రైవర్లకు రూ.3,84,30,000 విలువైన నగదు బదిలీ చేసినట్లు ఎమ్మెల్యే పి.విష్ణుకుమార్ రాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్యామల దీపిక, ఎంవిఐ మునీశ, ఆర్‌టిఒ దేవి తదితరులు పాల్గొన్నారు.

గోపాలపట్నం : జివిఎంసి 92వ వార్డు పరిధి ఎన్ఎడి కొత్తరోడ్డు జంక్షన్ వద్ద ఆటో డ్రైవర్లు సేవా పథకం కార్యక్రమాన్ని ప్రభుత్వ విప్ పెతకంశెట్టి గణబాబు ప్రారంభించారు. నియోజకవర్గం పరిధిలో సుమారు 2212 మంది లబ్ధిదారులకు రూ.3,31,80,000 చెక్కులు పంపిణీచేశారు. ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ శంకరరావు, కూటమి నాయకులు బొమ్మిడి రమణ, దాడి వెంకటరమేష్, అంగ ప్రశాంతి పాల్గొన్నారు.

పెందుర్తి : వేపగుంటలోని శ్రీకృష్ణదేవరాయ కల్యాణ మండపంలో ఆటో డ్రైవర్లకు చెక్కులను నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి గండి బాబ్జి పంపిణీచేశారు. ఈ కార్యక్రమంలో ఆవగడ్డ జ్యోతి, కోరాడ రాజబాబు, సృజన పాల్గొన్నారు.

ఆనందపురం : ఆనందపురం, భీమిలి, పద్మనాభం మండలాలకు చెందిన 5892 మంది ఆటో డ్రైవర్లకు మొత్తం రూ.8 కోట్లా 83 లక్షల 80 వేల చెక్కులను ఆనందపురం మండల పరిషత్ సమావేశ మందిరంలో భీమిలి రెవెన్యూ డివిజనల్ అధికారి సంగీత్ మాధుర్ అందించారు. ఈ కార్యక్రమంలో భీమిలి డిఎల్‌డిఒ నిర్మలాదేవి, ప్రత్యేక అధికారి కె.జ్ఞానవేణి, తహసీల్దార్ ఎస్.శ్రీనుబాబు, ఎంపిడిఒ వి.జానకి తదితరులు పాల్గొన్నారు.

నర్సీపట్నం : ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీ నెరవేర్చి వారి సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పాలన సాగిస్తుందని అసెంబ్లీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు అన్నారు, శనివారం మార్కెట్ యార్డు వద్ద 'ఆటో డ్రైవర్ల సేవలో' కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు, ఈ సందర్భంగా అయ్యన్న మాట్లాడుతూ జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి కొల్లు రవీంద్ర, అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్, జిల్లా కలెక్టర్ విజయ్‌కృష్ణన్, ఇతర అధికారులు, నేతలతో కలిసి ఆటోడ్రైవర్లకు రూ.15వేలు చొప్పున ఆర్థికసాయం అందజేశారు. ఈ సందర్భంగా అయ్యన్న మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా 13,746 మంది ఆటో క్యాబ్ డ్రైవర్లకు రూ.20.62కోట్లు వారి ఖాతాల్లో జమ చేస్తున్నట్లు తెలిపారు, కార్యక్రమంలో దాడి రత్నాకర్, జనసేన ఇంచార్జ్ రాజాన సూర్యచంద్ర, నర్సీపట్నం జెడ్పిటిసి రమణమ్మ, పలువురు కూటమి నాయకులు పాల్గొన్నారు.

రావికమతం: సిపిఎం, సిఐటియు ఆధ్వర్యంలో ఆటో కార్మికులు పోరాట ఫలితంగా ప్రభుత్వం ఏడాదికి రూ.15 వేల ఆర్థికసాయం అందజేస్తోందని కూటమి నేతలు అన్నారు. శనివారం రావికమతం ఆటో యూనియన్ అధ్యక్షుడు వరహాలుబాబును మండల టిడిపి అధ్యక్షుడు కోమటి శంకరరావు, పూర్వ అధ్యక్షుడు రాజనకొండ నాయుడు, జనసేన మండల అధ్యక్షుడు మైచర్ల నాయుడు, సర్పంచ్ గెంజి మోది నాయుడు, ఎంపిటిసి వేపాడ నాగేశ్వరావు, మాజీ వైస్ ఎంపిపి గెంజి వెంకటరమణ పాల్గొన్నారు.

అనకాపల్లి : ఆటో డ్రైవర్ల సేవలో భాగంగా అనకాపల్లి ఆర్ఒ కార్యాలయంలో ట్రాన్స్ పోర్టు డిపార్ట్మెంట్ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆటో రిక్షా, మ్యాక్సీ క్యాబ్, మోటర్ క్యాబ్ డ్రైవర్లకు స్థానిక ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ చేతుల మీదుగా రూ.15వేలు ఆర్థిక సాయం చెక్కులను అందజేశారు. అనకాపల్లి నియోజకవర్గం పరిధిలో 2032 మంది ఆటో డ్రైవర్లకు రూ.3కోట్లా 4లక్షలా 80వేలు నేరుగా లబ్ధిదారుల ఖాతాలోకి జమ చేసినట్లు కొణతాల తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బుద్ధ నాగ జగదీష్, రాష్ట్ర గవర కార్పొరేషన్ చైర్మన్ మల్ల సురేంద్ర, అధికారులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

దేవరపల్లి : ఆటో డ్రైవర్ల సేవలో కార్యక్రమాన్ని దేవరాపల్లిలో శనివారం ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి లాంఛనంగా ప్రారంభించారు. నియోజకవర్గంలో సమారు 2420 మందికి రూ.3.63 కోట్లు లబ్ధి చేకూరుతుందని చెప్పారు. హెల్ప్ డెస్క్‌లో ఆటో యజమానుల నుంచి వచ్చిన ఫిర్యాదుల్ని ఎమ్మెల్యే స్వయంగా స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేకాధికారి మంజుల వాణి, సర్పంచి పెంటమ్మ, మాజీ ఎంపీపీలు కిలపర్తి భాస్కరరావు పాల్గొన్నారు.

చోడవరం : ఆటో డ్రైవర్ల సేవలో కార్యక్రమంలో భాగంగా చోడవరంలో శనివారం పెద్ద ఎత్తున ఆటోలతో ర్యాలీ నిర్వహించారు. స్థానిక ఎమ్మెల్యే కేఎస్ఎన్ఎస్ రాజు ఆటో నడిపారు. అనంతరం పలువురు ఆటో డ్రైవర్లకు ఎమ్మెల్యే చేతుల మీదుగా చెక్కులు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో జి ఆంజనేయులు, పంచాయతీ ఈవో కే శ్రీనివాసరావు, టిడిపి నేత గూడూరు మల్లు నాయుడు, స్థానిక సర్పంచ్ బండి నూకాలమ్మ పాల్గొన్నారు.

బుచ్చయ్యపేట : బుచ్చయ్యపేటలో ఆటో డ్రైవర్ల సేవలో పథకం ప్రారంభోత్సవంలో విశాఖ డెయిరీ డైరెక్టర్ గేదెల సత్యనారాయణ పాల్గొని మాట్లాడారు. అనంతరం ఆటో డ్రైవర్లు ప్రధాని మోడీ, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ డి.నాగేశ్వరి దేవి, ఎంపీడీవో శివప్రసాద్ నారాయణ, కూటమి నాయకులు పాల్గొన్నారు.

యలమంచిలి : స్థానిక బస్టాండ్ సమీపంలో జరిగిన 'ఆటో డ్రైవర్ల సేవలో కార్యక్రమంలో టిడిపి నియోజకవర్గం ఇన్‌చార్జి ప్రగడ నాగేశ్వరరావు పాల్గొని మాట్లాడారు. లబ్ధిదారులతో ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ ర్యాలీ నిర్వహించారు. నియోజకవర్గంలో 1976 లబ్ధిదారులకు రూ.రెండు కోట్ల, 96 లక్షల 40 వేల చెక్కును అందించారు. కార్యక్రమంలో మన్సిపల్ చైర్ పర్సన్ రమాకుమారి, కూటమి నాయకులు పెంటకోట విజయ్, ఆడారి మంజు, కర్రి ఝాన్సీ పేర్కొన్నారు.

బల్క్‌డ్రగ్ పార్క్ రద్దు చేయాలని ధర్నా

ప్రజాశక్తి-అనకాపల్లి రూరల్ : జిల్లాలో నక్కపల్లి మండలంలో ఏర్పాటు చేయనున్న బల్క్ డ్రగ్ పార్క్‌ను రద్దు చేసి ప్రజల ప్రాణాలను కాపాడాలని కోరుతూ సిపిఐ ఆధ్వర్యంలో అనకాపల్లిలో శనివారం ధర్నా చేశారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి రాజాన దొరబాబు మాట్లాడుతూ బల్క్ డ్రగ్ పార్క్ ఏర్పాటు చేస్తే తీవ్రమైన కాలుష్యం వెదజల్లడం వల్ల మత్స్య సంపద, పచ్చని పంట పొలాలు తీవ్రంగా దెబ్బతింటాయని, మత్స్యకారులు, రైతులు తీవ్రంగా నష్టపోయి జీవన మరణ సమస్యతో బాధపడతారని ఆవేదన వ్యక్తం చేశారు. ఒక హెటిరో మందుల కంపెనీ వలన ఎన్నో అనర్థాలు ఎదుర్కొంటుంటే బల్క్ డ్రగ్ పార్క్ పేరుతో పదుల సంఖ్యలో కంపెనీలు ఏర్పాటు చేస్తే ఆ కంపెనీలో వాడే వ్యర్థ రసాయన జలాలు సముద్రంలో వదిలితే మత్స్య సంపద పూర్తిగా నశించిపోయి మత్స్యకారులకు పూర్తిగా ఉపాధి పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సిపిఐ నాయకులు పరమేశ్వరి, దేవుడుబాబు, బాబ్జి, సత్తిబాబు, వెంకటేశ్వరరావు, వైఎన్.భద్రం, వీరచారి, శంకరరావు, పోతురాజు, సత్యనారాయణ, సూరిబాబు పాల్గొన్నారు.

ధర్నా చేస్తున్న సిపిఐ నాయకులు, కార్యకర్తలు

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ప్రజాశక్తి-వడ్డాది : విద్యుత్ మరమ్మతులు కారణంగా ఆదివారం వడ్డాది సెక్షన్ పరిధిలోని పామాయిల్ ఫ్యాక్టరీ ఫీడర్, లోపూడి డిఆర్డిఓ ఫీడర్లలో పరిశ్రమలకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తామని ఏపీఈపీడీసీఎల్ ఏఈ రాజు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. సంబంధిత ఫీడర్లలో పరిశ్రమలకు, పెట్రోల్ బంకుకు, బంగారు మెట్ట కూడలిలో ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిచిపోతుందని పేర్కొన్నారు. మిగతా ప్రాంతాల్లో యధావిధిగా విద్యుత్ సరఫరా కొనసాగుతుందని తెలిపారు.

బిఎన్ రోడ్డు అధ్వానంపై జెడ్‌పి సమావేశంలో నిలదీత

ప్రజాశక్తి-వడ్డాది : బీఎన్ రోడ్డు అధ్వానం, నిర్మాణం పట్ల కూటమి ప్రభుత్వం నిర్లక్ష్యంపై బుచ్చయ్యపేట జెడ్పిటిసి దొండా రాంబాబు శనివారం జెడ్‌పి చైర్‌పర్సన్ సుభద్ర అధ్యక్షతన శనివారం విశాఖలో జరిగిన జిల్లా పరిషత్తు సర్వసభ్య సమావేశంలో నిలదీశారు. విజయరామరాజుపేట తాచేరు కాజ్వే కొట్టుకుపోయి రెండు నెలలు కావస్తున్నా ఇప్పటికీ పునరుద్ధరించలేదన్నారు. ఫలితంగా రవాణా వ్యవస్థ పూర్తిగా స్తంభించి పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. సకాలంలో డైవర్షన్ రోడ్డు నిర్మించకపోవడం వలన వడ్డాది, విజయరామరాజుపేటకు చెందిన ఇద్దరు వ్యక్తులు తాచేరు కాజ్వేలో పడి మృతి చెందారన్నారు. వాటిని ప్రభుత్వ హత్యలుగానే తాము భావిస్తున్నామని స్పష్టం చేశారు. సకాలంలో కాజ్వే నిర్మించకపోవడం వలనే ఈ మరణాలు సంభవించాయన్నారు. వడ్డాదిలో స్మశాన వాటిక లేకపోవడంతో కొన్ని వర్గాల వారు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని, పీకలలోతు నది దాటి ఆఖరి మజిలీకి వెళ్లాల్సి వస్తుందని వాపోయారు.

విద్యారంభ సర్టిఫికెట్ల పంపిణీ

ప్రజాశక్తి-మునగపాక : స్థానిక అంగన్వాడీ కేంద్రం-1లో ఐదు సంవత్సరాలు పూర్తి చేసుకున్న పిల్లలకు విద్యారంభ సర్టిఫికెట్లను శనివారం ఎంఈఓ వేణుగోపాలరావు, సర్పంచ్ దిమ్మల అప్పారావు అందజేశారు. కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్ అన్నపూర్ణ, అంగన్వాడీ టీచర్లు, ఏఎన్ఎం, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

జెపి ఆఫ్ సోర్స్ కార్మికుల నిరసన

నిరసన తెలుపుతున్న కార్మికులు

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : విశాఖపట్నం పోర్టులో పని చేస్తున్న జెపి ఆఫ్ సోర్స్ కార్మికులను విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ శనివారం జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద విశాఖ పోర్టు కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ అధ్యక్షులు బి.జగన్ మాట్లాడారు. జెపి కార్మికులకు నెలకు వేతనం రూ.17524 ఇవ్వాల్సి ఉండగా, రూ.14500 మాత్రమే ఇస్తున్నారని, మిగిలిన మొత్తం ఇవ్వకపోవడం యాజమాన్యానికి తగదన్నారు.

అంతేకాకుండా రోజుకు 8 గంటలు కాకుండా 12 గంటలు పని చేయించడం, సెలవులు ఇవ్వకపోవడం దారుణమన్నారు. ఆ విషయమై అడిగినందుకు కార్మికులందరినీ నిలుపుదల చేయటం చట్ట వ్యతిరేకమన్నారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు కెఎం.కుమార్ మంగళం, నాయకులు శ్రీను, తాతలు, అచ్యుత్, తరుణ్, కొర్లయ్య ముత్రాజు పాల్గొన్నారు.

అన్నసమారాధన

అన్నసమారాధనలో పాల్గొన్న భక్తులు

ప్రజాశక్తి -నక్కపల్లి : నక్కపల్లి వారపుసంత వద్ద దుర్గాదేవి ఆలయం ప్రాంగణంలో శనివారం భారీ అన్న సమారాధన చేపట్టారు. దేవి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేసిన అన్నసమారాధనలో పెద్ద సంఖ్యలో భక్తుల తరలివచ్చి భోజనాలు చేశారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ నిర్వాహకులు ఏర్పాట్లు చేశారు.

భక్తిశ్రద్ధలతో హోమం

ప్రజాశక్తి - నక్కపల్లి :నక్కపల్లి టీచర్స్ కాలనీలో దసరా నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా దుర్గాదేవి మండపం వద్ద శనివారం పురోహితులు శ్రీపాద ప్రసాద్ ఆధ్వర్యంలో చండీహోమం నిర్వహించారు.కార్యక్రమంలో సిహెచ్ రామ సూర్యనారాయణ రాజు (పెంకుల రాజు),మహిళలు పాల్గొన్నారు.

పట్టా భూములు వెబ్‌ల్యాండ్‌లో నమోదుకు

సమిష్టి పోరాటం

- సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వెంకన్న
- గిరిజనుల ఆందోళనతో ప్రత్యేక కమిటీ ఏర్పాటు

ప్రజాశక్తి- రావికమతం: సిపిఎం పోరాటంతో సాధించుకున్న పట్టాలకు సంబంధించిన భూముల వివరాలు వెబ్‌ల్యాండ్‌లో నమోదు వరకు అప్రమత్తంగా ఉండాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు డి. వెంకన్న, జిల్లా కమిటీ సభ్యుడు కె.గోవింద్ అన్నారు. శనివారం మండలంలో కొమర గ్రామంలో సాలం రాజబాబు అధ్యక్షతన సాగుదారులతో సమావేశంలో వారు మాట్లాడుతూ, 2012లో సిపిఎం ఆధ్వర్యంలో గిరిజనుల పోరాట ఫలితంగానే ఉరలోవ రెవెన్యూ పరిధిలో 450 ఎకరాల భూములకు 350 మంది గిరిజనులకు పట్టాలు సాధించుకున్నామన్నారు. ఆయా భూముల్లో జీడిమామిడి తదితర పంటలతో జీవనోపాధి పొందుతున్నప్పటికీ, పట్టాల పొందిన భూముల వివరాలను నేటికీ లబ్ధిదారుల పేరిట డిజిటల్ వెబ్ ల్యాండ్‌లో నమోదు చేయకపోవడం దారుణమన్నారు. దీంతో సాగు భూములకు పట్టాలతో హక్కుదారులైనప్పటికీ, అన్నదాత సుఖీభవ, పంట రాయితీలు, బ్యాంకు రుణాలు వంటి ప్రభుత్వ సంక్షేమ పథకాలు, ఇతర ప్రయోజనాలకు నోచుకోలేకపోతున్నారన్నారు. దీనిపై గిరిజనుల ఆందోళనతో దిగొచ్చిన రాష్ట్ర ప్రభుత్వం భూమి శిస్తుల కమిషనర్ ఆదేశాలతో జాయింట్ కలెక్టర్ ఛైర్మన్‌గా, నర్సీపట్నం,అనకాపల్లి ఆర్‌డిఒలు, జిల్లా సర్వేయర్, అసిస్టెంట్ సర్వేయర్, వి.మాడుగుల తహశీల్దార్లతో జిల్లా కలెక్టర్ ఒక కమిటీని ఏర్పాటు చేశారన్నారు. దసరా అనంతరం గ్రామసభ నిర్వహించి, దీనిపై నెల రోజుల్లో సర్వే రికార్డు రూపొందించి నివేదించాల్సి ఉందన్నారు. ఈ నేపథ్యంలో సాగుదారులైన గిరిజనులంతా ఐక్యంగా ఉండి, తమ భూసమస్యను పరిష్కరించుకోవాలన్నారు.

మాట్లాడుతున్న సిపిఎం నేత వెంకన్న

క్వారీ బ్లాస్టింగ్‌ల నుంచి కాపాడండి

- రాజన్నపాలెం, గదబపాలెం దళిత, గిరిజనుల వినతి

ప్రజాశక్తి - రోలుగుంట : నల్లరాయి క్వారీ బాంబ్ బ్లాస్టింగ్‌లతో దద్దరిల్లుతున్న తమ గ్రామాన్ని కాపాడాలని రోలుగుంట మండలం రాజన్నపేట, గదబపాలెం గిరిజనులు, దళితులు కోరారు. స్థానికంగా మహాత్మగాంధీ విగ్రహానికి వినతి పత్రం అందజేసి, తమ గోడు మొరపెట్టుకున్నారు. ఈ సందర్భంగాసిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు కె.గోవిందరావు మాట్లాడుతూ సర్వేనెంబర్ 216, 231, 232ల్లో 4.79 హెక్టార్ల విస్తీర్ణంలో నల్లరాయి తీసేందుకు అనుమతులు పొందిన ఎల్.రాజు రోడ్డు మెటల్ బిల్డింగ్ స్టోన్ కంపెనీ ఇష్టారాజ్యంగా పేలుళ్ల జరపడంతో రాజన్నపేట, గదబపాలెం గ్రామాల్లో 40 ఇళ్లతోపాటు, రామాలయం గుడి బీటలు వారిందన్నారు. బ్లాస్టింగ్ సమయంలో భారీ శబ్దానికి టీవీలు పాడవ్వటంతోపాటు చిన్నపిల్లలు, వృద్ధులు హడలిపోతున్నారన్నారు. దీనిపై జిల్లా కలెక్టర్, నర్సీపట్నం ఆర్‌డిఒకు ఫిర్యాదు చేయగా, నర్సీపట్నం మైన్స్ అధికారిని పరిశీలనకు పంపగా, క్వారీని పరిశీలించి వెళ్లిపోయారే తప్ప, నష్టపోయిన ఇళ్లను చూడలేదన్నారు. బాధితుల కష్టాలను అడిగి తెలుసుకోలేదన్నారు. స్థానిక తహశీల్దార్ స్వయంగా క్వారీ నష్టాలను పరిశీలించిన నేపథ్యంలో దీనిపై ఉన్నతాధికారులకు నివేదించి న్యాయం చేయాలని కోరారు. మాజీ జెడ్‌పిటిసి బోనంగి రామలక్ష్మి, మహిళా సంఘం నాయకులు కృష్ణవేణి, రైతు సంఘం నాయకులు ఈర్ల రాంబాబు, సువ్వల సత్తిబాబు పాల్గొన్నారు.

గాంధీజీని వేడుకుంటున్న దళితులు, గిరిజనులు

గ్రామీణ క్రీడలకు ప్రభుత్వ ప్రోత్సాహం

- సాఫ్ట్‌బాల్ పోటీల ప్రారంభోత్సవంలో అసెంబ్లీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు

ప్రజాశక్తి-గొలుగొండ : రాష్ట్రంలో క్రీడలకు పూర్వ వైభవం తెచ్చి, గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించడమే ప్రభుత్వ లక్ష్యమని అసెంబ్లీ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు అన్నారు శనివారం మండలంలో ఎఎల్.పురం కృష్ణదేవిపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా ప్రాంగణంలో అల్లూరి సీతారామరాజు మెమోరియల్ 12వ సబ్‌జూనియర్ అంతర్ జిల్లాల సాఫ్ట్‌బాల్ ఛాంపియన్‌షిప్ పోటీలను జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, గతంలో ప్రతి జిల్లా, నియోజకవర్గంలో క్రీడా పోటీలు ఉత్సాహంగా జరిగేవని, కానీ రానురాను వాటి ప్రాధాన్యత తగ్గిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. తాను కూడా ఒకప్పుడు వాలీబాల్ క్రీడాకారుడిగా రాష్ట్ర స్థాయి వరకు వెళ్లానని గుర్తు చేసుకున్నారు. క్రీడల ప్రాముఖ్యతను గుర్తించి, ప్రతి నియోజకవర్గంలో క్రీడా పోటీలు నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. పోటీల్లో పాల్గొనడానికి రాష్ట్రంలోని 13 జిల్లాల నుంచి విచ్చేసిన క్రీడాకారులకు స్వాగతం పలికారు. అల్లూరి సీతారామరాజు నడయాడిన పవిత్ర భూమి కృష్ణదేవిపేటలో ఈ క్రీడలు జరగడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. క్రీడల నిర్వహణలో స్థానిక ఎస్ఐ తారకేశ్వరావు చూపిస్తున్న శ్రద్ధను, యువతకు ఇస్తున్న శిక్షణను అయ్యన్నపాత్రుడు ప్రత్యేకంగా అభినందించారు. ఆయన చొరవతో డిఎస్‌సి శిక్షణ పొందిన 11 మందికి ఉద్యోగాలు రావడం గర్వకారణమన్నారు. ఇలాంటి అధికారుల సేవలు ఎంతో అవసరమని కొనియాడారు. పోటీల నిర్వహణకు తన వంతుగా రూ.యాభై వేల విరాళం అందిస్తున్నట్లు ప్రకటించారు. ఈ ఛాంపియన్‌షిప్‌లో బాలుర విభాగంలో 13 జట్లు, బాలికల విభాగంలో 13 జట్లు, 416 మంది క్రీడాకారులు పాల్గొంటున్నారని నిర్వాహకులు తెలిపారు. 6వ తేదీ వరకు మూడు రోజుల పాటు జరిగే పోటీల్లో విజేతలు జాతీయ పోటీలకు అర్హత సాధిస్తారన్నారు. క్రీడాకారులందరినీ పరిచయం చేసుకున్నారు.

పోటీలను ప్రారంభిస్తున్న అసెంబ్లీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు

కార్యక్రమంలో నర్సీపట్నం డిఎస్‌పి శ్రీనివాసరావు, టిడిపి మండల అధ్యక్షులు వేణుగోపాల్, జనసేన నర్సీపట్నం నియోజకవర్గ సమన్వయకర్త రాజాన సూర్యచంద్ర, నర్సీపట్నం రూరల్ సిఐ రేవతమ్మ గొలుగొండ ఎస్ఐ రామారావు, మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్ అడిగర్ల అప్పలనాయుడు, చోద్యం పిఎసిఎస్ అధ్యక్షులు చిటికెల సాంబమూర్తి, చోద్యం సర్పంచ్ ఆదపురెడ్డి గోపాలకృష్ణ, కమిటీ ఛైర్మన్ లగుడు రాజుల నాయుడు, హెచ్ఎం కృష్ణ ప్రసాద్, ఎంపిపి జి మణికుమారి, స్థానిక సర్పంచ్ లోచల సుజాత, సాఫ్ట్‌బాల్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

వైద్య కళాశాలలపై తప్పుడు ప్రచారం

- అయ్యన్న పాత్రునికి స్పీకర్ లక్షణాలు లేవు
- మాజీ ఎమ్మెల్యే ఉమాశంకర్‌గణేష్

జిఒ ప్రతులను చూపుతున్న మాజీ ఎమ్మెల్యే గణేష్

ప్రజాశక్తి -నర్సీపట్నం టౌన్ : ప్రభుత్వ వైద్యకళాశాలలపై స్పీకర్‌స్థాయిలో అయ్యన్నపాత్రుడు తప్పుడు ప్రచారం చేస్తున్నారని నర్సీపట్నం మాజీ ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర గణేష్ ఆరోపించారు.ఎటువంటి జిఒలు లేకుండా మెడికల్ కాలేజీల నిర్మాణాలు ప్రారంభించారని అయ్యన్న వ్యాఖ్యలను ఖండించారు అయ్యన్నపాత్రుడకు స్పీకర్ క్వాలిటీస్ లేవనిమండిపడ్డారు. శనివారం మీడియా సమావేశంలో గణేష్ మాట్లాడుతూ వైద్యకాలేజీలకు ఎటువంటి జిఒలు లేకుంటే, కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఎందుకు నిధులు మంజూరు చేశారని ప్రశ్నించారు. జగనన్న ప్రభుత్వంలో ఇచ్చిన జిఒలను మార్చి పిపిపి విధానంలో ప్రయివేటుకు కట్టబెట్టాలనుకోవడం దుర్మార్గమన్నారు. దీని వల్ల పేద విద్యార్థులకు వైద్యవిద్య దూరమౌతుందని ఆవేదన వ్యక్తం చేశారు. మన్యానికి ముఖద్వారంగా ఉన్న నర్సీపట్నం ప్రాంతంలో వైద్యకళాశాలతోపాటు ఆసుపత్రి ఏర్పాటౌతుందని, తద్వారా స్థానికులతోపాటు గిరిజనులకు మెరుగైన వైద్యం అందుబాటులోకి వస్తుందన్నారు. ఇప్పటికైనా తప్పుడు ప్రచారాలు మానుకోని, వైద్యకళాశాలలను ప్రభుత్వమే పూర్తిచేసి నిర్వహించాలని డిమాండ్ చేశారు. రాజ్యాంగబద్ధ పదవిలో ఉన్న స్పీకర్ అయ్యన్న తప్పుడు ప్రచారాలు మానుకోవాలని హితవు పలికారు

గోవాడ సుగర్స్‌ను

గాడిలో పెట్టండి

- కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌ఛార్జి కొండలరావు

మాట్లాడుతున్న పడాల కొండలరావు

ప్రజాశక్తి -మాడుగుల : గోవాడ సుగర్ ఫ్యాక్టరీకి అవసరమైన నిధులు మంజూరుచేసి, పూర్తిస్థాయి క్రషింగ్ అయ్యేలా చర్యలు చేపట్టాలని కాంగ్రెస్ మాడుగుల నియోజకవర్గ ఇన్‌ఛార్జి పడాల కొండలరావు కోరారు. శనివారం మాడుగులలో విలేకర్లతో మాట్లాడుతూ, జిల్లాలో అన్ని సుగర్ ఫ్యాక్టరీలు మూత పడ్డాయని,మిగిలిన గోవాడ షుగర్ ఫ్యాక్టరీ మూతబడకుండా స్పీకర్ అయ్యన్న పాత్రుడితో పాటు మాడుగుల, చోడవరం ఎమ్మెల్యేలు బండారు సత్యన్నారాయణమూర్తి, కెఎస్ రాజులు చర్యలు తీసుకోవాలని కోరారు. చెరకు రైతుల కష్టాలను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకువెళ్లి ఫ్యాక్టరీ, ఆధునీకరణ పనులకు అవసరమయ్యే నిధులు మంజూరు చేయించి 26వేల మంది సభ్యరైతులు, ఫ్యాక్టరీ రోడ్డున పడకుండా ఆదుకోవాలని కోరారు. గత ఏడాది ఫ్యాక్టరీ మరమ్మత్తులు కారణంగా చెరకు రసం వృధాగా పోయిందన్నారు. ఈ ఏడాది అసలు క్రషింగ్ జరుగుతుందా? లేదనే సందిగ్ధంలో రైతులు ఉన్నారన్నారు. గోవాడ సుగర్స్‌పై తక్షణమే తగు నిర్ణయంతీసుకోకుంటే రైతులను సమీకరించి ఫ్యాక్టరీ వద్ద ఆందోళన చేస్తామని హెచ్చరించారు.కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పాత్రపల్లి రాంబాబు, రైతు సంఘం మండల అధ్యక్షుడు పిల్ల అప్పారావు, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు యేసు రాజు, చోడవరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్‌ఛార్జి కామిరెడ్డి పాత్రుని నాయుడు పాల్గొన్నారు.

బల్క్‌డ్రగ్ పార్కుతో భవిష్యత్ నాశనం

21వ రోజుకు మత్స్యకారుల ఆందోళన

మత్స్యకారుల ఆందోళనకు సంఘీభావం తెలిపిన నాయకులు

ప్రజాశక్తి- నక్కపల్లి : బల్క్ డ్రగ్ పార్కును ఏర్పాటుతో తమ జీవితాలను నాశనం చేయొద్దని, బల్క్ డ్రగ్‌ను రద్దు చేసే వరకు పోరాటం కొనసాగిస్తామని మత్స్యకారులు ముక్తకంఠంతో తేల్చి చెప్పారు. మండలంలో మత్స్యకార గ్రామమైన రాజయ్యపేటలో బల్క్ డ్రగ్ నిలుపుదల చేయాలని డిమాండ్ చేస్తూ మత్స్యకారులు తలపెట్టిన శాంతియుత దీక్షలు శనివారం 21 వ రోజుకు చేరాయి. మత్స్యకారులు దీక్షలకు సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం అప్పలరాజు, వైసిపి నేత వీసం రామకృష్ణ, జెడ్‌పిటిసి గోసల కాసులమ్మ, దార్ల ఉమాదేవి సంఘీభావం ప్రకటించి, ఆందోళనలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సముద్రాన్ని డంపింగ్ యార్డ్‌గా మార్చి మత్స్యకారుల జీవితాన్ని నాశనం చేయొద్దన్నారు. బల్క్ డ్రగ్ ఏర్పాటు చేస్తే మత్స్యకారుల ఉనికి ప్రమాదం వాటిల్లుతుందన్నారు. బల్క్ డ్రగ్‌ను వ్యతిరేకిస్తూ మత్స్యకారులు 21 రోజులుగా ఆందోళన చేస్తున్నా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించకపోవడం దుర్మార్గమన్నారు. మత్స్యకారుల పోరాటానికి తామంతా అండగా నిలుస్తామన్నారు. కార్యక్రమంలో మత్స్యకార నాయకులు పిక్కి తాతీలు, మైలపల్లి మహేష్ బాబు, బాబ్జి, నానాజీ, చేపల సోమేష్,సూరి బాబు పాల్గొన్నారు.

బల్క్ డ్రగ్ పార్క్ రద్దుకు ఉద్యమం

ప్రజాశక్తి -నర్సీపట్నం టౌన్ : నక్కపల్లి మండలంలో మత్స్యకార గ్రామమైన రాజయ్యపేటలో బల్క్ డ్రగ్ పార్క్ ఏర్పాటు రద్దును కోరుతూ సిపిఐ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్త ఆందోళనలు చేపడతామని సిపిఐ జిల్లా కార్యదర్శి రామునాయుడు హెచ్చరించారు. రాజయ్యపేటలో మత్స్యకారుల శాంతియుత రిలే దీక్షలు 21వ రోజుకు చేరినా ఎటువంటి స్పందన లేకపోవడంతో, వారికి సంఘీభావంగా శనివారం నర్సీపట్నం ఆర్‌డిఓ కార్యాలయం వద్ద సిపిఐ ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. ఆర్‌డిఓ కార్యాలయ ఎఓకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో డిహెచ్‌పిఎస్ నాయకులు డిసిహెచ్ క్రాంతి, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి జి.ఫణీంద్ర కుమార్, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మర్రి బాబులు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి శ్రీనివాసరావు, రైతు సంఘం నాయకులు లక్ష్మి, నర్సీపట్నం రూరల్ కార్యదర్శి శ్రీరామ్మూర్తి, సిపిఐ సీనియర్ నాయకులు కొండలరావు, భవాని పాల్గొన్నారు.

పారిశుధ్యానికి ప్రాధాన్యత

ట్రాక్టరు తొట్టెను ప్రారంభిస్తున్న సర్పంచ్ సుజాత

ప్రజాశక్తి - గొలుగొండ : మేజర్ పంచాయతీ ఎఎల్.పురంలో పారిశుధ్యానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని సర్పంచ్ లోచల సుజాత అన్నారు. శనివారం పంచాయతీ కార్యాలయం వద్ద చెత్తసేకరణ, తరలింపునకు ట్రాక్టర్‌కు కొత్తతొట్టెను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, గ్రామంలో చెత్త సేకరణకు ప్రస్తుతమున్న తొట్టె చిన్నదికావడం, అంతేకాక అది తుప్పుపట్టడంతో ఇబ్బందులు నెలకొన్న నేపథ్యంలో కొత్త తొట్టెను చేయించామన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ ఎంపిడిఓ ఉలబాల శ్రీనివాసరావు, కార్యదర్శి కొరుప్రోలు శ్రీనివాసరావు, కూటమి నేతలు బొడ్డు జమీల్ , పాల్గొన్నారు.

ప్రజల మొర ఆలకించండి !

ప్రజాశక్తి - గ్రేటర్ విశాఖ బ్యూరో

'అన్ని అరాచకాలనూ ఒకేసారి చేసెయ్యాలి' అన్న ఇటాలియన్ తత్వవేత్త మాకియవెల్లి మాటలు గుర్తుకు తెచ్చేలా రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వ తీరు సాగుతోంది. ఉమ్మడి విశాఖ జిల్లాలో అభివృద్ధి పేరిట వినాశకర ప్రాజెక్టులను తెస్తోంది. ప్రజల జీవితాలను, పర్యావరణాన్ని ధ్వంసం చేసే ప్రాజెక్టుల కోసం తహతహలాడుతోంది. ప్రజల మొరను కనీసంగా ఆలకించడం లేదు. ఎంతసేపూ కార్పొరేట్లకు మేలుచేసే ప్రాజెక్టుల దిశగానే రాష్ట్ర ప్రభుత్వం సాగుతోంది. వైజాగ్ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ వద్దంటూ కార్మికులు, ప్రజలు ఐదేళ్లుగా పోరాడుతున్నా కూటమి సర్కారుకు పట్టడం లేదు. ప్రైవేటీకరణపై బుకాయింపులకు దిగడం పరిపాటిగా మారింది. ఉమ్మడి విశాఖ జిల్లాకు చెందిన రాజ్యసభ ఎంపీ గొల్ల బాబూరావు ఇటీవల స్టీల్‌ప్లాంట్‌పై పార్లమెంట్‌లో వేసిన ప్రశ్నకు..మూతకు దగ్గరగా విశాఖ ఉక్కు ఉందని సాక్షాత్తు ఉక్కు శాఖ మంత్రి కుమారస్వామి చెప్పడం చూస్తే కూటమి పాలకులు ప్రజలను, కార్మికులను ఎలా ఏమారుస్తున్నారో ఇట్టే అర్థమవుతుంది. ప్రైవేటీకరణ జరగదని మాటలు చెప్పడం

తప్ప చంద్రబాబు, పవన్‌లు అదే మాటను కేంద్రంతో చెప్పించడం లేదు. దీన్ని బట్టే వారి విధానం స్పష్టమవుతోంది. విశాఖ డెయిరీ రైతుల సమస్యలపైనా, డెయిరీ యాజమాన్యం అక్రమాలపైనా వేసిన 'శాసనసభా కమిటీ'ని కూటమి ప్రభుత్వం నిద్రపుచ్చేసింది. డెయిరీ ఛైర్మన్ ఆడారి ఆనంద్ కుమార్ బిజెపిలో చేరడంతో ఆ విచారణ కాస్త వెనకపట్టుపట్టేసింది. పెదగంట్యాడలో అదానీ అంబుజా సిమెంట్ ఫ్యాక్టరీపై చంద్రబాబు ప్రభుత్వం ముందుకెళ్తోంది. ఫ్యాక్టరీ వస్తే చుట్టుపక్కల గ్రామాల ప్రజలు కాలుష్యం బారిన పడి చావాల్సిందే. ప్రజల ప్రాణాలను ప్రభుత్వం లెక్కచేయకుండా అనుమతులు ఇచ్చేసింది. అలాగే అనకాపల్లి జిల్లాలోని నక్కపల్లిలో బల్క్ డ్రగ్ పార్కు విషయంలోనూ, అల్లూరి జిల్లా ఏజెన్సీలో హైడ్రో పవర్ ప్రాజెక్టుల విషయంలోనూ తన దూకుడును ప్రదర్శిస్తోంది తప్ప ప్రజలకు ఎదురయ్యే పరిణామాలను అస్సలు పట్టించుకోవడం లేదు. శనివారం జరిగిన ఉమ్మడి విశాఖ జిల్లా ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశంలో రోడ్లు, ఆసుపత్రుల్లో వైద్య సదుపాయాల లేమి, ఏజెన్సీలో నాశిరకం విత్తనాల సమస్య వంటివి ప్రస్తావనకు వచ్చాయి. ఆయా సమస్యలపై ఇప్పటికైనా కూటమి సర్కారు దృష్టి సారించాల్సి ఉంది. వినాశకర ప్రాజెక్టులను నిలుపుదల చేయాల్సి ఉంది.

భూముల రీ సర్వేను సద్వినియోగం చేసుకోవాలి

గ్రామసభలో మాట్లాడుతున్న తహశీల్దార్

ప్రజాశక్తి -నక్కపల్లి : భూముల రీసర్వేను రైతులు సద్వినియోగం చేసుకోవాలని తహసిల్దార్ నరసింహమూర్తి అన్నారు. శనివారం మండలంలో దేవవరం, డిఎల్ పురం గ్రామాల్లో భూముల రీ సర్వేపై గ్రామసభ, అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ నరసింహమూర్తి మాట్లాడుతూ సర్వే బృందం ఆయా గ్రామాల్లో భూములు సర్వే చేస్తారని, రైతులు దగ్గరుండి భూములను సర్వే చేయించుకోవాలన్నారు. రెండు గ్రామాల్లోనూ సర్వే ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్ లు గొర్ల రాఘవ కుమారి, కిల్లాడ కష్ణ, ఎంపీటీసీ సభ్యులు కొండ్ర కనకారావు, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దేవర సత్యనారాయణ, సర్వేయర్ సత్తిబాబు, నాయకులు పాల్గొన్నారు.

FOR SALE
Flats - Individual Houses
Commercial Bits and
Shops and Sites
AVAILABLE
7993061977

డి పట్టా భూములు వెబ్‌ల్యాండ్‌లో నమోదు చేయాలి

కలెక్టర్‌కు వినతిపత్రం ఇస్తున్న సన్యాసిరావు

ప్రజాశక్తి -మాడుగుల.: డిఫారం పట్టా భూములు వెబ్ ల్యాండ్‌లో నమోదు చేయాలని టిడిపి మండలఅధ్యక్షుడు నందారపు సన్యాసిరావు కోరారు. శనివారం జిల్లా కలెక్టరు విజయకృష్ణన్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. 2010, 2011, 2012లలో ఉరలోవ కొండప్రాంతంలో 314 మందికి 444.26 ఎకరాలు, నాగాళ్ళు కొండ రెవెన్యూ పరిదిలో 469 మందికి 654.47 ఎకరాలు, కొప్పుకొండమ్మ రెవెన్యూ పరిధిలో 54 మందికి 84.69 ఎకరాలు డిఫారం పట్టాలిచ్చి పాసుపుస్తకాలు అందజేసా రన్నారు. కానీ నేటికీ ఆయా భూముల వివరాలు వెబ్‌ల్యాండ్‌లో నమోదు చేయక పోవడంతో వారంతా బ్యాంకు రుణాలు, ఇతర ప్రభుత్వ పథకాలను పొందలేక పోతున్నారన్నారు. తహశీల్దార్ రమాదేవి, ఉండూరు దేముడు, నాయిన సత్యనారాయణ ఉన్నారు.

జిఎస్‌టి కొత్త రేట్లు ప్రకారం సరుకులు విక్రయించాలి

- లేకుంటే వ్యాపారులపై చర్యలు
- జిఎస్‌టిఒ ఎం.స్వర్ణలత
- ప్రజాశక్తి కథనానికి స్పందించిన అధికారులు

ప్రజాశక్తి - యలమంచిలి

మారిన గూడ్స్ అండ్ సర్వీస్ టాక్స్ (జిఎస్‌టి) ప్రకారం వ్యాపారులు వినియోగదార్లకు సరుకులు విక్రయించాలని, లేనిచో ఆయా వ్యాపార సంస్థలపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని యలమంచిలి మండల జిఎస్‌టి నోడల్ అధికారి ఎం.స్వర్ణలత హెచ్చరించారు. స్థానిక ప్రైవేటు కళ్యాణ మండపంలో వ్యాపారులతో శనివారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మారిన జిఎస్‌టి అమలులో పారదర్శకంగా ఉండాలని వ్యాపారులకు సూచించారు. జిఎస్‌టి అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్స్ డి.ఉత్తరకుమార్, డి.స్వరూప్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కార్యక్రమంలో వ్యాపారులు తమ బిల్లింగ్ చేసే విధానంలో అప్‌డేట్ కావాలని సూచించారు. లేనిచో వినియోగదారుల చట్టంలో దోషులుగా మిగులుతారని హెచ్చరించారు. సవరించిన ధరల పట్టికను షాపులో వినియోగదారులకు కనిపించే విధంగా ప్రదర్శించాలన్నారు. మున్సిపల్ కమిషనర్ ప్రసాదరాజు మాట్లాడుతూ జిఎస్‌టి అమలుతో పాటు ప్లాస్టిక్‌ను నిషేధం పాటించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపిడిఓ కె.శ్రీనివాసరావు, మెప్మా సిఎంఎం పద్మావతి, ఆడిటర్ ఎన్‌వి.మన్యాలు, కిరాణా వ్యాపారుల సంఘం అధ్యక్షులు, సిమెంట్ అండ్ ఐరన్ అసోసియేషన్ అధ్యక్షులు, గోల్డ్ మర్చెంట్ అసియేషన్ ప్రతినిధి, ఏజెన్సీ అసోసియేషన్ అధ్యక్షులు, వ్యాపారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం నోడల్ అధికారి స్వర్ణలత మాట్లాడుతూ 'ప్రజాశక్తి'లో గురువారం ప్రచురించిన 'జిఎస్‌టి తగ్గుదలపై ప్రచారం భేష్.. అమలులో తుస్' అన్న శీర్షికన ప్రచురించిన కథనం మేరకు యలమంచిలిలో ఈ అవగాహన శిబిరం ఏర్పాట్లు చేసినట్లు వివరించారు.

వ్యాపారుల సమావేశంలో మాట్లాడుతున్న అధికారులు

పరిస్థితులకు అనుగుణంగా సంస్థలను నడపాలి

ప్రజాశక్తి-సబ్బవరం : నేడు సమాజంలో మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా వ్యవస్థాపకులు (ఎంట్రెప్రినేటర్) తమ ఆలోచన విధానం మార్చుకొని వ్యాపార ధోరణులకు అనుగుణంగా సంస్థలను ముందుకు తీసుకుపోవడానికి కృషి చేయవలసి ఉంటుందని తమిళనాడు సెంట్రల్ యూనివర్సిటీ ప్రొఫెసర్ చంద్రమోహన్ అన్నారు. మండలంలోని దామోదరం సంజీవయ్య జాతీయ న్యాయ విశ్వవిద్యాలయంలో న్యాయ విద్యార్థులకు "క్వాలిటీస్ అఫ్ ఎంట్రెప్రినేటర్స్ అండ్ లీడర్స్ ఇన్ ది కార్పొరేట్ వరల్డ్" అనే అంశంపై శనివారం ప్రత్యేక ఉపన్యాసం నిర్వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రొఫెసర్ చంద్రమోహన్ మాట్లాడుతూ ఒక కొత్త వ్యవస్థాపకుడిగా ఎదగాలంటే ఎలాంటి లక్షణాలను అలవర్చుకోవాలో విద్యార్థులకు వివరించారు. దేశంలో అనేకమంది తమ సంస్థలను ముందుకు కొనసాగిస్తూ అనేక మందికి ఉద్యోగాలను ఇవ్వగలిగారో, వారిని స్ఫూర్తిగా తీసుకొని ప్రతి ఒక్కరు ఎంట్రెప్రినేటర్‌గా ఎదిగి భారత ఆర్థిక వ్యవస్థను ముందుకు తీసుకువెళ్లే సైనికులుగా తయారుకావాలని సూచించారు. కార్యక్రమంలో వర్సిటీ ఉపకులపతి ప్రొఫెసర్ డి.సూర్యప్రకాశరావు, విశ్వవిద్యాలయ అధ్యాపకులు, విద్యార్థులు, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ప్రొఫెసర్ చంద్ర మోహన్